Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి: 4 సంచిక: 110
పేజీలు - 8 వెల- రూ 5:00
తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

గురువారం 12, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి పథకాలు



2లో..

# కాంగ్రెస్ నేతల్లో ఉత్కంఠ

- టికెట్ల కోసం ఆశావహుల ప్రయత్నాలు
- టికెట్ వస్తుందో లేదో అని ఆందోళన
- అసంతృప్తులకు చెక్?పెట్టేలా పార్టీ వ్యూహాలు
- కులాల ప్రాతిపదికగా టిక్కెట్ల కేటాయింపుల్లో ప్రాధాన్యత!!
- జాబితా ఆలస్యం అయ్యే కొద్దీ ఆశావహుల్లో ఉత్కంఠ



హైదరాబాద్,అక్టోబర్11 : తెలంగాణ అసెంబ్లీ నోటిఫికేషన్ వెలువడినా ఇంకా జాబితా రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నేతల్లో ఉత్కంఠ పెరుగుతోంది. దీనికి తోడు టికెట్ల కోసం ఆశావహుల నుంచి వస్తోన్న డిమాండ్లతో టీపీసీసీ ఉక్కిరిబిక్కిరౌతోంది.ఎమ్మెల్యే అభ్యర్తుల ఖరారులో జరుగుతోన్న జాప్యం.. పొత్తుల విషయంలో కాంగ్రెస్?అధిష్టానం తీసుకుంటున్న నిర్ణయాలు.. తెలంగాణలో పాగా వేయాలనుకుంటున్న ఆ పార్టీ గెలుపుపై ప్రతికూల ప్రభావం చూపేలా కనిపిస్తున్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రానే వచ్చింది. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన అధికార పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంది. ఒక వైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మరోవైపు మంత్రి హరీశ్ రావు.. చెరో దిక్కు సుడిగాలి పర్యనలు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో పోటీ చేయబోయే అభ్యర్థులెవరనేది ఇంకా తేలకపోవడంతో ఆశావహుల్లో గుబులు మొదలైంది. 119 నియోజకవర్గాలకు గానూ డిమాండ్ ఊహించని స్థాయిలో ఉండటంతో సర్దుబాటు చేయడం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సవాలుగా మారింది. కులాల ప్రాతిపదికగా టిక్కెట్ల కేటాయింపుల్లో ప్రాధాన్యత కల్పించాలంటూ రోజు రోజుకు డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటికే బీసీ నేతలు తమకు 34 నియోజకవర్గాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. మహిళా కాంగ్రెస నాయకులు 25 సీట్లడుగుతున్నారు. కమ్మ జేఏసీ మిగతా 2లో..



## ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇవ్వడం

# కాంగ్రెస్‌కి అలవాటే

- హామీలు ఇవ్వడం మరచిపోవడం పరిపాటే
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్11 : ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. హామీలు ఇవ్వడం అమలు చేయకపోవడం కూడా ఆ పార్టీకి అలవాటేనని అన్నారు. దేవరకొండ నియోజకవర్గానికి చెందిన బిల్యా నాయక్, ఆయన అనుచరులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ భవన్‌లో మంత్రి జగదీశ్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్.. బిల్యా నాయక్, ఆయన మిగతా 2లో..

## బిఆర్ఎస్ ఎంత ఏడ్చినా గెలుపు కాంగ్రెస్‌దే

### భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్గొండ,అక్టోబర్11 : బీఆర్ఎస్ నేతలు.. ఎంత ఏడ్చినా నల్గొండలో గెలిచేది నేనేనని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రజలు విసిగి పోయారని అన్నారు. ఇచ్చిన హామీలు మరచి కుటుంబ సంక్షేమ పాలన సాగించారని అన్నారు. బుధవారం నాడు నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇప్పటికే 70 మంది ఉన్నా సింగిల్ పేర్ల జాబితాను ఫైనల్ చేశాం. తదుపరి డబుల్ పేర్లు ఉన్న లిస్ట్‌లో పేర్లు పరిశీలించక లిస్ట్‌ను ఫైల్ చేస్తాం. వీలైతే మొత్తం లిస్ట్ ఒకేసారి విడుదల చేస్తాం. కుదరకపోతే దసరా ముందే 16 తేదీ లోపు 70 మందితో మొదటి లిస్ట్ ప్రకటిస్తాం. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండూ ఒక్కటే. ప్రభుత్వ మిగతా 2లో..

## రాష్ట్రంలో బీజేపీకి అనుకూల

# వాతావరణం

- మా గ్రాఫ్ తగ్గినట్లు తప్పుడు ప్రచారం
- మేము రాజకీయంగా కొట్లాడుతాం
- మీరు నిజాం, రజాకార్ల వారసులా?
- రజాకార్ సినిమా అంటే మీకు భయమెందుకు?
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



హైదరాబాద్,అక్టోబర్11 : ఆదిలాబాద్ వేదికగా అమిత్ షా బహిరంగ సభకు విపరీతమైన స్పందన వచ్చిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీకి అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. మా గ్రాఫ్ తగ్గినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మేము రాజకీయంగా కొట్లాడుతాం అంతే గానీ.. కేసీఆర్ బాగుండాలని కోరారు. నిజాంకు వ్యతిరేకంగా వచ్చే రజాకార్ సినిమా అంటే మీకు భయమెందుకు? అని ప్రశ్నించారు. మీరు నిజాం, రజాకార్ల వారసులా? ఎంఐఎం బాధపడుతుందని మీరెందుకు భయపడుతున్నారు? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి 50 ఏళ్లకు మెచ్యురిటీ వస్తే పెళ్లెప్పుడు పిల్లలెటపుడు? అంటూ వ్యంగాస్త్రం వేశారు. మిగతా 2లో..

## కాంగ్రెస్ చేయలేని అభివృద్ధి

# కేసీఆర్ చేశారు

### కాంగ్రెస్ పాలనపై మంత్రి హరీష్‌రావు విమర్శలు



హైదరాబాద్,అక్టోబర్11 : తెలంగాణలో అసెంబ్లీ షెడ్యూల్ తర్వాత వివిధ పార్టీల నేతల హడావిడి ఎక్కువైపోయింది. ఒకరిపై ఒకరు మాటల యుద్ధాలకు దిగుతున్నారు. అటు అధికార పార్టీ నేతలు, ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శల వర్షం కురిపించుకుంటున్నారు. తాజాగా మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో కాలిపోయే మోటర్లు.. కరెంటు కటకటలు.. కరువులు కర్ఫ్యూలే ఎక్కువ అని ఆరోపించారు. అయితే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భారీ బహిరంగ మిగతా 2లో..

## జనం నాడి తెలిసిన నాటు వైద్యుడు కెసిఆర్

- ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన తాంత్రికుడు
- జనంతో ఎలా చప్పట్లు కొట్టించాలో తెలిసిన భూతవైద్యుడు
- ముచ్చటగా మూడాసారి గద్దెనెక్కే వ్యూహాల్లో అపర చాణుక్యుడు మిగతా 2లో..



# కాంగ్రెస్ టిక్కెట్ల కోసం కుంపులాటలు

- అనుకూలమైన వారికి టిక్కెట్లు ఇప్పించేందుకు నాయకుల విశ్వ ప్రయత్నాలు
- ఇబ్రహీంపట్నం టిక్కెట్ విషయంలో రాజుకుంటున్న కుంపటి



హైదరాబాద్,అక్టోబర్11 : ఇబ్రహీంపట్నం నియో జకవర్గం టికెట్ కాంగ్రెస్ పార్టీలో తాజా గా మం టలు రేపుతున్నది. వాస్తవానికి భువ నగిరి పార్ల మెంటు పరిధిలోకి వచ్చే ఈ స్థానం నుంచి తనకు అనుకూలమైన నేతను బరిలోకి దించేం దుకు చాలాకాలంగా కోమటిరెడ్డి వెం కట్‌రెడ్డి ప్రయత్నా లు చేస్తున్నారు. ఇందులో భా గంగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మర్రి నిరంజన్‌రెడ్డికి టికెట్ ఇప్పించేందుకు ప్రయ త్నా లు చేస్తున్నారు. మాజీ ఎంపీపీ అయిన నిరం జన్‌రెడ్డి గతంలో స్థానిక సంస్థలకు సంబంధించి వివిధ హోదాల్లో పని చేశారు. స్థానికంగానూ మంచి పట్టుందనేది ఆయన వర్గం వారు చెబుతున్నారు. ఈ నేపథ్య ంలో ఇప్పటిదాకా మిగతా 2లో..

## ప్రజానాడి




## సహకార రంగాల సేవల్లో ముందంజలో దక్షిణ భారతదేశం

### తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌదరరాజన్?



హైదరాబాద్,అక్టోబర్11 : ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీలో అఖిల భారత సహకార సంఘం ఆధ్వర్యంలో దక్షిణాది రాష్ట్రాల సహకార సదస్సు నిర్వహించారు. హైదరాబాద్?లోని నాంపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌదరరాజన్? ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశంలో సహకార సంఘాల పరిణామం గురించి పేర్కొన్నారు. దేశంలో సహకార రంగం బలోపేతం, రైతుల అభ్యున్నతిపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా విశేషంగా కృషి చేస్తోందని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. హైదరాబాద్ నాంపల్లి ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీలో అఖిల భారత సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల సహకార సదస్సుకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ ఛైర్మన్ టీఎస్ మార్క్‌ఫెడ్, గంగారెడ్డి, జాతీయ సహకార సంఘం చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సుధీర్ మహాజన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెద్ ప్రకాష్ సేథియా, ఇతర ఉన్నతాధికారులు, వివిధ రాష్ట్రాల సహకార ఉద్యమకారులు, నిపుణులు పాల్గొన్నారు. మిగతా 2లో..

## ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇవ్వడం కాంగ్రెస్‌కి అలవాటే

(మొదటిపేజీ తరువాయి)

అనుచరులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్‌తో మాత్రమే గిరిజనులకు న్యాయం జరుగుతదని చెప్పి బీఆర్ఎస్‌లో చేరుతున్నానని బిల్యా నాయక్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. ఇవాళ వాస్తవం ఏందంటే.. దశాబ్దాలు కొట్లాడితే పరిష్కారం కాని సమస్యలు మేం అడగక ముందే పరిష్కారం చేశారని బిల్యా నాయక్ అన్నారని పేర్కొన్నారు. కేసీఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చారు. 30 వేల మంది గిరిజన బిడ్డలు.. వార్డు మెంబర్ల నుంచి సర్పంచ్‌ల వరకు ప్రజాప్రతినిధులుగా ఎదిగారు. ఇది మాకు ఒక కానుక అని బిల్యా నాయక్ తెలిపినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఫ్లోరోసిస్‌ను రూపుమాపిన నాయకుడు కేసీఆర్ మాత్రమే అని చెప్పారు. అన్నింటికి మించి గిరిజన జాతికి రిజర్వేషన్లు కల్పించారు. మా తండాలకు త్రీ ఫేజ్ కరెంట్ వస్తుందని బిల్యా చెప్పారు. విద్యా, ఉద్యోగాల్లో 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన మొనగాడు కేసీఆర్ అని ఆయన చెప్పారు. ఇన్ని కారణాల వల్ల బీఆర్ఎస్‌లోకి వస్తున్నాను. రాజకీయంలో కూడా చూసుకోవాలని కాకపోతే ఇన్ని కారణాలు ఉన్నాయని బిల్యా నాయక్ చెప్పారని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. రవీంద్ర నాయక్, బిల్యా నాయక్ మంచి మిత్రులమని చెప్పారని కేటీఆర్ తెలిపారు. ఎలక్షన్లప్పుడే తిట్టుకుంటాం తర్వాత మంచిగానే ఉంటామని చెప్పారు. భవిష్యత్‌లో కూడా కలిసే ఉంటాం.. ఇద్దరు నాయకులు కలిసిన తర్వాత.. దేవరకొండ నియోజకవర్గంలో 60 వేల మెజార్టీ రావాలని కేటీఆర్ సూచించారు. గత 15 రోజుల నుంచి 32 నియోజకవర్గాలకు వరకు తిరిగానని కేటీఆర్ గుర్తు చేశారు. ఆదిలాబాద్ నుంచి వనపర్తి దాకా, సత్తుపల్లి నుంచి మెదక్ వరకు.. తెలంగాణలోని నాలుగు మూలాలను తిరిగాను. ప్రజల మూడ్ స్పష్టంగా కనబడుతోంది. ప్రజల నుంచి అసహనం వ్యక్తం కావడం లేదు. ప్రభుత్వం మీద వ్యతిరేకత కనబడకపోగా, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే పేదలు, రైతులు, బడుగు, బలహీన వర్గాలు బాగుంటారని ప్రజలు విశ్వసిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీ వాళ్లు.. కొత్త అంగిలాగు కుట్టించుకుంటారు.. ఇండ్లకు సున్నాలు వేసుకుంటారని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రి తానంటే తాను అని పోటీ పడుతారు. ఇక మీడియాలో కూడా సర్వే వస్తది.. అంతా అయిపోయిందంటారు. గమ్మతైన డైలాగులు, ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తారు. 2018లో అప్పుడు పీసీసీ ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్ రెడ్డి. కేసీఆర్‌ను ఓడించే దాకా గడ్డమే తీయను అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. మరి ఉత్తమన్న గడ్డం ఉందో పీకిందో తెలియదు గానీ, ఇలాంటి డైలాగులు మస్తుగా విన్నాం. ఇప్పుడున్న రేవంత్ రెడ్డి కూడా డైలాగులు కొట్టిండు. కొడంగల్‌లో నన్ను ఓడిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్టేట్‌మెంట్ ఇచ్చిండు. ఆ సన్నాసి మళ్లా పోటీ చేస్తుండు.. అది వేరే విషయం కానీ.. ఇలా బేకర్ డైలాగులు కొడుతారు. ఐదారేండ్ల కింద ఓటుకు నోటు.. ఇప్పుడేమో సీటుకు నోటు.. అందుకే రేవంత్ రెడ్డిని ఇప్పుడు రేటంత రేటంత అని అంటున్నారు. వాళ్లతోటి ఏం కాదని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

## కాంగ్రెస్ చేయలేని అభివృద్ధి కేసీఆర్ చేశారు

(మొదటిపేజీ తరువాయి)

సభ ఏర్పాట్లు చేస్తోంది. జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి స్వాగత సభ, 16వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ విజయవంతం కోసం నియోజకవర్గ స్థాయి సన్నాహక సదస్సులో మంత్రులు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు జనగామ అంటే ఎంతో ప్రేమ అని అన్నారు. 2001 సంవత్సరంలో ప్రతి మండలంలో గులాబీ జెండా ఎగిరినగడ్డ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామలో గులాబీ జెండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ఢిల్లీని సైతం కదిలించి తెలంగాణ సాధించారని, రాష్ట్రం కోసం ఉమ్మడి రాష్ట్రంలో గులాబీ జెండా కప్పుకున్న ఎమ్మెల్యేలు రాజీనామా చేశారన్నారు. అయితే 2010లో తెలంగాణల ఉద్యమ సమయంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరిచయం అయ్యారని, సీఎం సభ లక్ష మందితో జరగాలన్నారు. నిర్వహించే సభను కార్యకర్తలు ముందుండి నడిపించాలని, కార్యకర్తల కాళ్లు కడిగి నెత్తిన పోసుకున్నా తక్కువేనని వ్యాఖ్యానించారు. ఇక నిండు మనసుతో దీవించడమే బీఆర్ఎస్ క్రమశిక్షణ అని, కాంగ్రెస్ మాట్లాడే మాటలు కుర్చీ కోసమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అవకాశం ఇచ్చినా.. చేసిందేమి లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ చేయలేని అభివృద్ధి కేసీఆర్ చేసి చూపించాడన్నారు. కాంగ్రెస్‌కు వేసిన ఓటు వృధానేనని15న సీఎం కేసీఆర్ మేనిఫేస్టోను ప్రకటిస్తారని, 16న జనగామ బహిరంగ సభకు హాజరవుతారని అన్నారు. కాంగ్రెస్ చేసేవి అట్టి మాటలేనని, బీఆర్ఎస్ మాత్రం చేతల ప్రభుత్వమని పేర్కొన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను తుంగలో తొక్కిందని, కేసీఆర్ మేనిఫెస్టోను పూర్తి స్థాయిలో అమలు చేశారన్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం ఆలోచిస్తారని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో బీజేపీకి అనుకూల వాతావరణం

(మొదటిపేజీ తరువాయి)

వారంటీ లేని పార్టీ గ్యారెంటి ఇస్తే ఎవరు నమ్ముతారని అన్నారు. కేంద్ర సహకారం లేకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ఎలా అభివృద్ధి చేస్తుందన్నారు. కరీంనగర్ లో పోటీ చేయాలనుందని నా కోరిక చెప్పాను. మా అధిష్టానం ఆదేశిస్తే చేస్తా అని క్లారిటీ ఇచ్చారు. బీజేపీ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందన్న అమిత్ షా కామెంట్స్ నిజం కాదా?? అని అన్నారు. మీరిద్దరూ ఒకటి కాకపోతే ఎంఐఎంకు దమ్ముంటే.. మీరు అల్లాను ప్రార్థిస్తే.. హైదరాబాద్ దాటి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఓల్డ్ సిటీని న్యూ సిటీగా ఎందుకు మార్చడం లేదన్నది చెప్పాలన్నారు. జనసేనతో పొత్తు గురించి అధిష్టానం చూసుకుంటుంది. మాకున్న సమాచారం ప్రకారం మేము ఒంటరిగానే వెళ్తామన్నారు. ఎంఐఎం అడ్డాగా చెప్పుకునే భాగ్యలక్ష్మి గుడి దగ్గరకు అన్ని పార్టీలను రప్పించిన ఘనత మాదన్నారు. చివరకు ఎంఐఎం నేతలు కూడా భాగ్యలక్ష్మి ఆలయం పేరు కలవరిస్తున్నారని అన్నారు బండిసంజయ్. గ్రామాల్లో పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సొమ్ము ఒక్కరిది సోకు ఒక్కరిది అంటూ మండిపడ్డారు. గ్రామాల్లో పండించిన ప్రతి గింజ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. గొనె సంచి పైసలు కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రోకరిజం చేస్తుందన్నారు. ఉపాధి హామీ పైసలు కూడా కేంద్రమే ఇస్తుందని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ పథకాలు కేంద్రమే ఇస్తుందని, పంట నష్ట పోయిన రైతులకు ఇంతవరకు నష్ట పరిహారం అందలేదని మండిపడ్డారు. యువతను గంజాయికి అలవాటు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత భవిష్యత్ తో అడ్డుకుంటున్నారని, బీఆర్ఎస్ పార్టీ కబ్జాలు తట్టుకోలేక కష్టాల్లో ఉన్నారని అన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణలో అధికారం వస్తుందన్నారు. కొంత మంది అధికారులు వాళ్ళ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. సీఎం కార్యాలయంలో పదవి విరమణ పొందిన అధికారులతో ఎలా పనిచేస్తున్నారు? అని ప్రశ్నించారు. సీట్లు ప్రకటించిన బిఆర్ఎస్ ఏ టికెట్ గ్యారెంటీ లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏ సర్వేలు కూడా బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇస్తే అప్పుల తెలంగాణగా మారుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడ ఉన్నారు? కేసీఆర్ మంచిగా ఉండాలని నేను కోరుకుంటున్నానని అన్నారు. ముఖ్యమంత్రి సతీమణి తిరుమలలో పూజలు చేస్తున్నారని అన్నారు. మంత్రి కేటీఆర్ ఎందుకు పూజలు చేయడం లేదు? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు.. ముఖ్యమంత్రి ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. సిరిసిల్లలో కేటీఆర్ కు ఓటమి తప్పదు అంటూ బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## బిఆర్ఎస్ ఎంత ఏడ్చినా గెలుపు కాంగ్రెస్‌దే



వ్యతిరేక ఓటు చీల్చడానికే కుట్రలు చేస్తున్నారు. బీఆర్ఎస్ కుటుంబ పార్టీ. కాంగ్రెస్ పార్టీలో కులాల వారీగా అందరికీ న్యాయం చేస్తాం. కమ్యూనిస్టులతో చర్చలు జరుగుతున్నాయి. ఒక్కో పార్టీకి ఒక్కో సీటు లేకుంటే రెండు ఎమ్మెల్సీలు ఇస్తామని అన్నారు. కమ్యూనిస్టులతో పొత్తు ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీకి ఒంటరిగా గెలిచే సత్తా ఉంది. ధరణితో ఒక్కో ఎమ్మెల్యే వెయ్యి కోట్లకు అవినీతికి పాల్పడ్డారు. పది గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదు. 24 గంటలు కరెంటు ఇస్తున్నామని చెబుతున్న మంత్రి కేటీఆర్ నువ్వు కూడా 24 గంటలు తీగలు పట్టుకో.... ఆరు గంటలు ఇస్తే నువ్వు కూడా బతుకుతావు. అన్ని సర్వేల్లో కాంగ్రెస్ పార్టీకి 65- 75 సీట్లు వస్తాయని పలు సర్వేలు చెబుతున్నాయి. నల్గొండలో బీఆర్ఎస్ నేతలకు జండూబామ్ ఎప్పుడో ఒకసారే పనిచేస్తాది. బీఆర్ఎస్ నేతలు జండూబామ్‌తో ఏడ్చి.. ప్రజలను ఏడిపించేలా చేశారు. ఎంత ఏడ్చినా ఏం చేసినా 40 రోజుల్లో దుకాణం బంద్ అవుతాదని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సెటైర్లు వేశారు.

# దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి పథకాలు

- గ్రామీణ రోడ్ల అభివృద్ధికి పెద్దపీట
- మిషన్ భగీరథతో తీరిన మంచినీటి గోస
- రోడ్లు భవనాల శాఖమంత్రి వేముల ప్రశాంతరెడ్డి



నిజామాబాద్,అక్టోబర్11 : గ్రామీణ రోడ్ల అభివృద్ధికి తెలంగాణ సర్కార్ పెద్ద పీట వేస్తున్నదని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రవాణా సౌకర్యాన్ని మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం అత్యధిక నిధులతో రహదారులను నిర్మిస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరుగుతున్నదన్నారు. దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. ప్రతి ఇంటికి రెండు నుంచి మూడు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేస్తున్నారన్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనం మిషన్ భగీరథ పథకమేనన్నారు. ఈ పథకం ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన నీరు అందిస్తూ తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపారన్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే మరింత మేలు జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని, బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను సమానంగా తీసుకెళు తున్నదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నం చేసి అసాధ్యాన్ని.. సుసాధ్యం చేసిన అపర భగీరథుడని మంత్రి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వేసవి కాలం వస్తే గొంతు తడుపుకోవడానికి సైతం తీవ్ర ఇబ్బందులు పడేవారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత దాహార్తిని తీర్చుకోవడానికి మహిళలు ఇబ్బందులు పడొద్దనే ఆలోచనతో సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నం చేసి మిష న్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ మంచినీళ్లు సరఫరా చేయిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలకు ఎలాంటి సంక్షేమ ప థకాలు అవసరమో సీఎం కేసీఆర్ తెలుసుకుని వారి అవసరానికి అనుగుణంగా ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే ఆదర్శమని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే మేలు జరుగుతుందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు ట్రైనింగ్!

**ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు**



హైదరాబాద్,అక్టోబర్11 : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్ టీమ్‌లకు ఎంసీసీ నోడల్ ఆఫీసర్, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి హెడ్ ఆఫీస్‌లో శిక్షణ ఇచ్చారు ఎన్నికల షెడ్యూల్ అక్టోబర్ 9న విడుదలైన నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చింది. ఎం.సి.సి లో ఎఫ్.ఎస్.టి, వి.ఎస్.టిలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లఘించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదిక అందించేల సిబ్బందికి సూచనలు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జి.పి.ఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం, లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ వీడియో రికార్డ్ తప్పనిసరిగా చేయాలి తెలిపారు. రాజకీయ పార్టీల మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రి పై వీడియో సర్వేలెన్స్ టీమ్‌లు రికార్డు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్ టీమ్ లు సీజ్ చేసిన నగదును కోర్టుకు సమర్పించాలని, ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాని నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్ (డీజీసీ హైదరాబాద్ కలెక్టరేట్)కు సమర్పించాలని తెలిపారు. ఈ సెల్ తగిన ఆధారాలను పరిశీలించి నేరారోపణ లేకపోతే ఆ నగదు ను సంబంధిత వ్యక్తులకు అందజేస్తారు. ఎన్నికల నియమావళి ప్రకారం నగర ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉన్నదని, 50వేలకు పైబడి ఉన్న నగదు కు సంబంధిత పత్రాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ప్రజలను ప్రలోబాలకు గురి చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా ఇంటి లోపల నగదు ఉంది అన్న సమాచారం అందిన వెంటనే ఇన్ కం ట్యాక్స్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ వాహనాలను కూడా చెక్ చేసే అధికారం ఉన్నదని తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు తమ ఖర్చును 40 లక్షలలోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు.ఎన్నికల వ్యయ మానిటరింగ్ నోడల్ అధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ.. ఎన్నికల అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయాన్ని చూపించకపోతే సెక్షన్ 10ఎ కింద డిస్మిస్ చేసే అవకాశం ఉందన్నారు. రూల్ 88 అనుసరించి పబ్లిక్ కూడా ఎన్నికల ఖర్చు ను లెక్కించే అధికారం ఉన్నదని తెలిపారు. అకౌంటింగ్ టీమ్ లు ప్రత్యేకంగా ఎస్.ఓ.ఆర్ (షాడో ఆఫ్ రిజిస్టర్) ఎఫ్.సి (ఎవిడెన్స్) ఎప్పటికప్పుడు పొందుపర్చడం జరుగుతుందని తెలిపారు. పెయిడ్ న్యూస్ ను ఎం.సి.ఎం.సి ద్వారా పరిశీలించి అనుకూల, విమర్శాత్మక వార్తల పై ఆర్.ఓ 96 గంటలలోపు ఎన్నికల అభ్యర్థికి నోటీసు అందిస్తారు. దానికి 48 గంటలలోపు అభ్యర్థి రిప్లే ఇవ్వాల్సి ఉంటుందని, అట్టి ఖర్చును అభ్యర్థి ఎన్నికల ఖాతాలో నమోదు చేస్తారని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులకు వంద నిమిషాలలోపు సమాధానం ఇవ్వాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా ఫిర్యాదు అందిన 15 నిమిషాలలోపు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఆ ప్రదేశానికి చేరుకొని 30 నిమిషాలలోపు రిపోర్ట్‌ను ఆర్.ఓ కు అందించాలని తెలిపారు. ఆర్.ఓ 50 నిమిషాలలోపు సంబంధిత పిటీషన్ ను డ్రాప్ కానీ, డిస్పోస్ కానీ పై అధికారులకు సమర్పించాలని తెలిపారు. సి-విజిల్ యాప్ లో సిటీజన్స్ ఫోటో, వీడియో, ఆడియో ద్వారా తమ ఫిర్యాదులను తెలుపవచ్చని తెలిపారు. సుమోటో ద్వారా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు కూడా ఫిర్యాదులను సి-విజిల్ లో పొందుపరచవచ్చు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు సి-విజిల్ ఇన్వెస్ట్ గేటర్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆక్రందనలు వినపడడం లేదా

**కెటిఆర్ ట్వీట్‌పై రేవంత్ రీ ట్వీట్**

హైదరాబాద్,అక్టోబర్11 : ప్రజల ఆక్రందనలు కనిపించడం లేదా అంటూ.. తెలంగాణ మంత్రి కేటీఆర్ ట్వీట్‌కు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కౌంటర్ ట్వీట్ ఇచ్చారు. దూరంగా ఉన్న బిడ్డ గుర్తుకొచ్చి గుండె బరువెక్కుతోందా కేటీఆర్. కొడుకుతో కొద్ది రోజుల ఎడబాటుకే ప్రాణం తల్లడిల్లిపోతోంది కదా. ఉద్యోగం కోసం ఏండ్ల తరబడి ఇంటి మొఖం చూడని, లక్షలాది మంది నిరుద్యోగుల తల్లిదండ్రుల ఆవేదన నీలా కాదనుకున్నావా?. సర్కారు హాస్టళ్లలో మీరు పెట్టే తిండి తినలేక ఏడుస్తున్నారని తెలిసి అమ్మానాన్నలు పడే ఆవేదన నీలా కాదనుకున్నావా?. కొడుకు తిరిగిరాక, పదేళ్లుగా ఏ సాయానికి నోచుకోక... కుమిలి కుమిలి ఏడుస్తున్న అమరవీరుడి కుటుంబ యాతన నీలా కాదనుకున్నావా?. మీ గ్లోబరీనా కంపెనీ ఉసురు తీసిన 30 మంది ఇంటర్ విద్యార్థుల కన్నపేగుల ఆక్రందన.. నీలా కాదనుకున్నావా?. తిండిపెట్టక చిన్నారులని ఏడిపించి, ఫీజు బకాయిలివ్వక యువతని గోసపెట్టి... ఉద్యోగాలివ్వక నిరుద్యోగులని వంచించిన మీ సర్కారుకు తల్లిదండ్రుల శాపం తగిలి తీరుతుంది.' అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

## సంస్కారం లేకుండా విమర్శలా

**కెటిఆర్ తీరుపై మండిపడ్డ లక్ష్మణ్**

హైదరాబాద్,అక్టోబర్11 : తెలంగాణ మంత్రి కేటీఆర్ సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలు వాస్తవాలు మాట్లాడుతుంటే కేటీఆర్ సంస్కారం లేకుండా నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు పెద్దవారిని తిడితే పెద్దవాన్ని అవుతానని కేటీఆర్ అనుకుంటున్నారు. సీఎం కాలేదని ఫ్రస్ట్రేషన్‌లో స్థాయినీ మించి మాట్లాడుతున్నారు. వాళ్ళ కాళ్ళకింద పీఠాలు కదులుతున్నాయి. మోడీ ,అమిత్ షా ఎక్కడ కేటీఆర్ నువ్వెక్కడ. ఃఖా వ్యతిరేక పవనాలు రాష్ట్రంలో వీస్తున్నాయి. ఒక రూపాయి ఇచ్చి 10 రూపాయలు గుంజుతున్నారు. నదులకు నడక నేర్పడం ఏమో కానీ మద్యాన్ని ఏరులై పారించారు. కేంద్ర ప్రభుత్వంకి సహకరించకుండా తెలంగాణ అభివృద్ధినీ అడ్డుకుంటున్నారు. గుజరాత్ కి వెళ్లి చూసి వస్తారు. అదే గుజరాత్ మోడల్ నీ ఎగతాళి చేస్తారు. తెలంగాణ ఎన్నికలు అంటే మద్యం, డబ్బు అయిపోయింది. కాంగ్రెస్, ఃఖా, ఓతిఓ పార్టీలు అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నాయి. 16 తర్వాత బీజేపీ లిస్ట్ కూడా వస్తుంది. అన్ని వర్గాల వారికి బీజేపీ మాత్రమే సముచిత స్థానం కల్పిస్తుంది. నోటిఫికేషన్ లోపే మానిఫెస్టో, చార్జిషీట్ కూడా విడుదల చేస్తాం.' అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు.

## కాంగ్రెస్ నేతల్లో ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)



10 సీట్లకు పట్టుబడుతోంది. ఓయూ విద్యార్థి జేఏసీ 11 స్థానాలు కేటాయించాలంటోంది. పార్టీలో కీలకంగా వ్యవహరిస్తోన్న తొమ్మిది కుటుంబాల నేతలు 18 సీట్లు డిమాండ్ చేస్తున్నారు. సకుటుంబ సమేతంగా టికెట్లు ఆశిస్తున్న జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, కొండా దంపతులు, దామోదర్ రాజనరసింహ, సీతక్క, అంజన్‌కుమార్ యాదవ్, మైనంపాటి హన్మంతరావు తదితరులకు ఎలాగైనా టికెట్లు సర్దుబాటు చేయాల్సిందే. టికెట్ల కేటాంపు అసంతృప్తికి దారితీస్తున్న నేపథ్యంలో ఆ సమస్య నుండి ఎలా గట్టెక్కాలోనన్న దానిపై కాంగ్రెస్ అధిష్టానం మేథోమథనం చేస్తోంది. ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన పక్షం రోజుల్లోనే అభ్యర్థులను ప్రకటించాలని ముందుగా భావించింది ఏఐసీసీ. అన్ని వర్గాల నుంచి సమాన ప్రాతిపాదికన టిక్కెట్ల డిమాండ్ కొత్త సమస్యను తెచ్చిపెట్టింది. దీంతో టీపీసీసీ సీనియర్లతో ఇప్పటికే అనేక మార్లు భేటీ అయిన అగ్రనేతలు టిక్కెట్ల కేటాయింపుపై చర్చలు జరిపారు. ముందుగా 30 మందితో తొలి జాబితా ప్రకటించాలని భావించిన అధిష్టానం.. తర్వాత 60 మంది, 70 మందితో కూడిన జాబితాను సిద్ధం చేసినట్లు ప్రచారం జరిగింది. పార్టీలో నెలకొన్న డిమాండ్‌తో ఇక నేరుగా 119 సెగ్మెంట్లకు అభ్యర్థులను ఖరారు చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. తాజాగా ఈ నెలా మూడో వారంలో ప్రారంభంకానున్న బస్సుయాత్ర తర్వాతే అభ్యర్థులను ప్రకటించాలని ఏఐసీసీ భావిస్తోంది. అయితే ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం కుటుంబంలో ఒకరికే ఇస్తారా లేక గెలుపు అవకాశాలనుబట్టి ఇద్దరిద్దరికి ఇస్తారా అనేది ఉత్కంఠగా మారింది. దీనికి తోడు కమ్యూనిస్టులు కూడా టికెట్లు కోరుతున్నారు. దీనికి తోడు అటు ఢిల్లీలోనూ, ఇటు గాంధీభవన్ దగ్గర ప్రతిరోజూ టికెట్ల కోసం ఆందోళనలు కొనసాగుతున్నాయి. తాజాగా గిరిజన నాయకులు కూగా గాంధీభవన్ వద్ద నిరసనలకు దిగారు. నాగం జనార్ధన్ రెడ్డి వర్గీయులు నాగర్ కర్నూల్ టికెట్ కోసం పట్టుబట్టారు. పరిస్థితి ఇలా ఉంటే అభ్యర్థుల విడుదలపై కాంగ్రెస్ నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. మరోవైపు కమ్యూనిస్ట్ పార్టీలతో పొత్తుల విషయం ఇంకా చర్చల స్థాయిలోనే ఉన్నాయి. వీటన్నిటికీ తోడు టికెట్ల కేటాయింపుపై మీడియాలో వస్తున్న కథనాలతో కూడా కాంగ్రెస్ నేతలు కలవరపడుతున్నారు. పెద్దలు ఎంత సర్ది చెప్పాలని చూసినా జాబితా ఆలస్యం అయ్యే కొద్దీ కాంగ్రెస్ ఆశావహుల్లో ఉత్కంఠ పతాకస్థాయికి చేరుతోంది. ఇదిలావుంటే సీట్ల విషయంలో సమర్థులైన నాయకులను సంప్రదించాకే నిర్ణయం తీసుకుంటామంటున్నారు అధిష్టానం ముఖ్యనేతలు.

## మునిగిపోయిన "టైటాన్" చివరి శిథిలం వెలికితీత

న్యూఢిల్లీ,అక్టోబర్11 : అట్లాంటిక్ మహాసముద్రంలో మునిగిపోయిన టైటానిక్ షిప్‌ను చూసేందుకు ఐదుగురితో సముద్రంలోకి వెళ్లిన టైటాన్ సబ్‌మెర్సిబుల్ విషాదకరంగా పేలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఐదుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఈ టైటాన్ చివరి భాగాలను యూఎస్ కోస్ట్ గార్డు వెలికితీసింది. టైటాన్‌కి సంబంధించి గతంలో కొన్ని భాగాలను ఉపరితలంపైకి తీసుకువచ్చారు. మిగిలిన అవశేషాలను సముద్రం అడుగు భాగాల నుంచి సేకరించినట్లు యూఎస్ కోస్ట్ గార్డు మంగళవారం తెలిపారు. వైద్య అధికారులు మానవ అవశేషాలను విశ్లేషిస్తున్నారు. మునిగిపోయిన నౌక టైటానిక్ శిథిలాలను చూపించేందుకు ఓషన్ గేట్ అనే సంస్థ టైటాన్ అనే సబ్ మెర్సిబుల్‌ని రూపొందించింది. ఈ ప్రమాదానికి ముందు పలుమార్లు టైటాన్ విజయవంతంగా టైటానిక్ వద్దకు వెళ్లి వచ్చింది. అయితే ఈ ఏడాది ఇలాగే మరోసారి టైటాన్ సబ్‌మెర్సిబుల్ టైటానిక్ వద్దకు ప్రయాణమైంది. దీనిలో బ్రిటిష్-పాకిస్తానీ వ్యాపారవేత్త షాజాదా దావూద్, అతని కుమారుడు సులేమాన్, బ్రిటిష్ వ్యాపారవేత్త హమీష్ హార్డింగ్, ఫ్రెంచ్ నేవీ డైవర్ పాల్ హెన్రీ నార్గోలెట్, ఓషన్ గేట్ కంపెనీ చీఫ్ స్టాక్ టన్ రష్ మొత్తం ఐదుగురు టైటాన్ లో ప్రయాణించి మృత్యువాతపడ్డారు.సముద్రం అడుగుభాగంలోకి వెళ్లే కొద్ది నీటి ఒత్తిడి టైటాన్‌పై చాలా ఉంటుంది. అయితే అందుకు తగ్గట్లుగానే దీన్ని నిర్మించారు. ఇదే టైటాన్ పేలిపోయేందుకు కారణమైంది. ఒత్తిడి ఎక్కువ కావడంతో ఇన్‌ప్లోజన్ అనే పేలుడు వల్ల టైటాన్ పేలిపోయింది. కొన్ని క్షణాల వ్యవధిలోనే ఇది జరిగింది. అందులో ప్రయాణిస్తున్న వారికి ఏం జరుగుతోందో తెలియకుండానే మరణించారు.

## సహకార రంగాల సేవల్లో ముందంజలో దక్షిణ భారతదేశం



పలు దేశాల్లో... ప్రత్యేకించి దక్షిణ భారతదేశంలో సహకార రంగంలో సవాళ్లు, విజయాలు నమోదు చేసుకుంటున్న సహకార సంఘాల విజయ గాధలను గవర్నర్? తమిళిసై గుర్తుచేసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానపరమైన నిర్ణయాలు, విధులు, భవిష్యత్తులో సహకార రంగ బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామీణ భారతంలో వ్యవసాయ రంగం అభివృద్ధి దృష్ట్యా క్షేత్రస్థాయిలో సహకార సంఘాల ద్వారా రైతులను నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని ప్రధాని నరేంద్రమోదీ లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఈ క్రమంలోనే అన్నదాతల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నారని గవర్నర్ తెలిపారు. వీటి ద్వారా వ్యవసాయంలో రాబడులు మరింత పెంచేందుకు, సహకార సంఘాలు మంచి తోడ్పాటు ఇవ్వాలని ప్రధాని ఆదేశమన్నారు. ఈ నేపథ్యంలో నేపథ్యంలో అఖిల భారత సహకార సంఘం వ్యవసాయం పట్ల నిరంతరం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో సహకార సంఘాలు జోరుగా ముందుకు సాగుతున్నాయి. ఈ సంఘాల ద్వారా రైతులు తమ మూలధనాన్ని పెంచుకోవచ్చు. ప్రభుత్వ రంగం మాదిరిగా పని చేసే ఈ సహకార సంఘం ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు సహాయం అందిస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల ఈ సంఘాలు రైతులను సంఘటితం చేస్తూ రాబడులు పెరిగేలా సహకరిస్తున్నాయి.

# మహిళ దారుణ హత్య

పెద్దపల్లి,అక్టోబర్11 : జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మంథని పట్టణం ఎరుకల గూడెంలో ఓ మహిళ దా రుణ హత్యకు గురైంది. గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి మహిళ గొంతు కోసి హతమార్చారు. మృతురాలు మంథని మండలం గుమ్మనూరు గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ రేషన్ డీలర్ బందెల రాజమణిగా గుర్తించారు. సమాచారం అందు కున్నర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, రాజ మణికి నలుగురు పిల్లలు ఉన్నారు. భర్త చనిపోవడంతో సంతోష్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తున్నది. భార్య పిల్లలు వున్న సంతోష్ రాజమణిని హత్య చేసి ఉంటాడని స్థానికులు అను మానం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మలయాళ నటి దివ్య ప్రభకు చేదు అనుభవం

హైదరాబాద్, అక్టో బర్11 : ప్రముఖ మలయాళ నటి దివ్య ప్రభకు చేదు అనుభవం ఎదురైంది. విమానంలో ఆమె లైంగిక వేధింపులకు గురైంది. దివ్య.. మంగళవారం ముంబై నుంచి కొచ్చికి ఎయిర్ ఇండియా ఎఐ 681 విమానంలో ప్రయాణించింది. ఆ సమయంలో పక్క సీటులో ఉన్న వ్యక్తి తనను వేధింపులకు గురి చేసినట్లు నటి వెల్లడించింది. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. 'మద్యం మత్తులో ఓ వ్యక్తి 12సీ సీటులో కూర్చున్నాడు. తర్వాత తన సీటును 12బీకి మార్చుకుని, నా పక్క సీటు (12ఏ)లోకి చేరాడు. విండో సీటు కోసం నాతో వాగ్వాదానికి దిగాడు. నన్ను భౌతికంగా తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. నేను ఈ విషయాన్ని వెంటనే ఎయిర్ హోస్టెస్‌కు దృష్టికి తీసుకెళ్లాను. దీంతో వారు విమానం టేకాఫ్‌కు కొద్ది సేపటికి ముందు నా సీ టును మార్చారు. కానీ, అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత ఈ విషయాన్ని విమానాశ్రయ సిబ్బంది, ఎయిర్ ఇండియా ఆఫీస్ సిబ్బందికి చెప్పాను. దాంతో పోలీసుల సాయం పొందాలని వారు నాకు సూచించారు. దీంతో నేను ఈ విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయవలసిందిగా కేరళ పోలీసులకు ఈ మెయిల్ ద్వారా అధికారికంగా ఫిర్యాదు చేశాను' అని నటి వివరించింది.

## ఉగ్రవాది షాహిద్ లతీఫ్ కాల్చివేత



న్యూఢిల్లీ,అక్టోబర్11 :పఠాన్‌కోట్ ఉగ్రదాడికి సూత్రధారి, భారత్ మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది షాహిద్ లతీఫ్ హత్యకు గురయ్యాడు. పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్‌లో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపేశారు. నిషేధిత ఉగ్రసంస్థ జైషే మహమ్మద్ (ఏవఓ)లో సభ్యుడైన 41 ఏండ్ల లతీఫ్.. 2016, జనవరి 2న జరిగిన పఠాన్‌కోట్ దాడికి వ్యూహ రచన చేశాడు. దానిని అమలు చేయడానికి సియా ల్‌కోట్ నుంచి నలుగురు ఉగ్రవాదులను పంపించాడు. కాగా, 1994, నవంబర్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద లతీఫ్‌ను పోలీసులు భారత్‌లో అరెస్టు చేశారు. 2010లో జైలు నుంచి విడుదలైన అతడు.. వాఘా సరిహద్దుల మీదుగా పాకిస్థాన్‌కు పరారయ్యాడు. అనంతరం జైషే మహమ్మద్‌లో చేరిన అతడు భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను నిర్వహిస్తున్నాడు. 1999లో జరిగిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం హైజాక్‌లో అతడు నిందితుడిగా ఉన్నాడు. అయితే నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అతడిని మోస్ట్‌వాంటెడ్ టెర్రరిస్టుగా ప్రకటించింది.

## ఓటుకు నోటు కేసు.. విచారణ వాయిదా వేసిన సుప్రీంకోర్టు

హైదరాబాద్,అక్టోబర్11 : ఓటుకు నోటు కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి వేసిన పిటిషన్ పై విచారణ వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. అయితే, ఓటుకు నోటు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును చేర్చాలి అంటూ సుప్రీం కోర్టులో ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.. 2017లో ఓటుకు నోటు కేసులో రెండు పిటిషన్లు వేశారు ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణ రెడ్డి.. రెండు పిటిషన్ల విషయానికి వెళ్తే.. ఓటుకు నోటు కేసులో చంద్రబాబును నిందితుడిగా చేర్చాలంటూ ఒక పిటిషన్ వేయగా.. తెలంగాణ ఏసీబీ నుంచి కేసును సీబీఐకి బదిలీ చేయాలంటూ మరో పిటిషన్ దాఖలు చేశారు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి.. అయితే, సిద్ధార్థ లూత్రా అందుబాటులో లేరని కేసు నాలుగు వారాలు వాయిదా వేయాలని కోరారు చంద్రబాబు తరపు న్యాయవాది.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపు న్యాయవాది.. అయితే, విచారణ తేదీని ఖరారు చేస్తామన్న తెలిపిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను వాయిదా వేసింది. కాగా, గతంలో తెలంగాణలో ఓటుకు నోటు కేసు సంచలనం సృష్టించిన విషయం విదితమే.

## పాకిస్తాన్, తాలిబాన్‌ల తరహాలోనే కాంగ్రెస్ పార్టీ

### హమాస్ తీర్మానంపై ఆగ్రహం

న్యూఢిల్లీ,అక్టోబర్11 : పాలస్తీనాకు మద్దతు ఇస్తూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) తీర్మానం చేసింది. అయితే ఈ తీర్మానంపై అస్సాం సీఎం, బీజేపీ నేత హిమంత బిశ్వ సర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రకటన పాకిస్తాన్, తాలిబాన్ ప్రకటనల్ని పోలి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీపై ఎక్స్(ట్విట్టర్)లో విమర్శలు ఎక్కుపెట్టారు. "కాంగ్రెస్ తీర్మానంలో మూడు పోలికలు ఉన్నాయి. హమాస్‌ని ఖండించలేదు. ఇజ్రాయిల్‌పై దాడుల్ని ఖండించలేదు. బందీలుగా ఉన్న మహిళలు, పిల్లలపై మౌనం" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుజ్జగింపు రాజకీయాలకు దేశ ప్రయోజనాలను త్యాగం చేయడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందని అస్సాం సీఎం ఆరోపించారు. సోమవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ.. పాలస్తీన ప్రజల భూమి, స్వయంపాలన, గౌరవంగా జీవించే హక్కు కోసం దీర్ఘకాలిక మద్దతు ఉంటుందని తీర్మానం చేసింది. ఇజ్రాయిల్ దళాలు, హమాస్ ఉగ్రవాదుల మధ్య తక్షణ కాల్పులు విరమణ కోసం పిలుపునిచ్చింది. ఈ విషయంపై బీజేపీ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిన తర్వాత, మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా ఇలాటి వైఖరిని తీసుకున్నారని ఎత్తిచూపింది. భారత్ జోడో యాత్ర సక్సెస్ తర్వాత బీజేపీ కాంగ్రెస్ గురించి మాత్రమే మాట్లాడుతోందని, వాజ్‌పేయి గతంలో చేసిన ప్రసంగాన్ని, తన చరిత్రను మరిచిపోయిందని లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ లీడర్ గౌరవ్ గొగోయ్ అన్నారు. హమాస్ తీర్మానంపై కాంగ్రెస్ పార్టీలో విభేదాలు వచ్చాయనే వార్తల్ని కాంగ్రెస్ తోసిపుచ్చింది.

## సిద్ధిపేట సిఎం బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన



సిద్ధిపేట,అక్టోబర్11 : రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగింది. ఇప్పటికే 115 మంది అభ్యర్థులను ఒకేసారి ప్రకటించిన బీఆర్ఎస్ విపక్షాలకు అందనంత దూరంలో నిలచింది. ఇక అసలు సిసలైన పోరాటాన్ని మొదలు పెడుతున్నది. ప్రత్యర్థులను చిత్తుచేసేలా రణగర్జన వినిపించబోతున్నది. అభివృద్ధే అస్త్రాలుగా సీఎం కేసీఆర్ ఎన్నికల సమరాంగణంలోకి అడుగుపెట్టనున్నారు. ఇప్పటికే ప్రచార వ్యూహాన్ని ఖరారుచేశారు. ఈ నెల 15న ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించనున్నారు. తొలి విడతలో భాగంగా 17 రోజుల్లో 42 నియోజకవర్గాలను చుట్టిరానున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 17న సిద్ధిపేటలో ప్రచారం చేయనున్నారు. ప్రగతి-ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తారు. నేపథ్యంలో సభా స్థలిని మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. అధికారులు సలహాలు, సూచనలు అందించారు. స్వరాష్ట్రంలో జరిగిన రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచార పర్వాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ప్రారంభించినట్టే ఈ సారీ అక్కడి నుంచే ప్రారంభించనున్నారు. తొలి విడతగా 17 రోజుల్లో 42 నియోజకవర్గాలను చుట్టే బాధ్యతను కేసీఆర్ నెత్తికెత్తుకున్నారు. 17 రోజుల షెడ్యూల్‌లో నవంబర్ 9న రెండు నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలుచేసి సభల్లో పాల్గొంటారు. 15వ తేదీన హుస్నాబాద్ సభతో ప్రచారం జోరు మొదలు కానున్నది. 15 నుంచి 18వ తేదీ వరకు 5 నియోజకవర్గాల్లో సభలు నిర్వహిస్తారు. దసరా పండుగ తర్వాత 26 నుంచి తిరిగి ప్రచారం ప్రారంభిస్తారు.

# కోట్లు కొట్టు... టిక్కెట్టు పట్టు

- ఎంఎల్ఏ టిక్కెట్ల కోసం భారీగా ముడుపులు
- ఒక్కో నియోకవర్గానికి పెరుగుతున్న ఆశావహులు
- ఎఐసిసి కోర్టులో రాజేంద్రనగర్ లొల్లి




హైదరాబాద్,అక్టోబర్11 : దేశ రాజధాని ఢిల్లీలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపికపై ఏఐసీసీ స్థాయిలో తర్జనభర్జనలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. టికెట్ కోసం ఎవరు అధికంగా పార్టీ రాష్ట్ర స్థాయి ముఖ్యనేతలకు ముడుపులు సమర్పించుకుంటే వారికే టికెట్ వరించే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకుల్లో గుసగుసలు మొదలయ్యాయి. ఇప్పటికే అధికార పార్టీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేనే మరోసారి బరిలోకి దించిన విషయం తెలిసిందే. కాగా కాంగ్రెస్ నుంచి బలమైన అభ్యర్థి ఎవరన్నది ఇప్పటికీ స్పష్టతలేకపోవడంతో ఆ పార్టీ క్యాడర్ నిస్తేజంగా దిక్కులు చూస్తున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి 11మంది ఆశావహులు ఎమ్మెల్యే టికెట్ కోసం అధిష్టానానికి దరఖాస్తులు చేసుకోగా.. వారిలో నుంచి పీసీసీ స్థాయి కమిటీ వడపోత చేపట్టి ముగ్గురి పేర్లను ఏఐసీసీకి పంపినట్లు సమాచారం. వారిలో టికెట్ ఎవరికి వస్తుందో తెలియక.. ఆశావాహులు కనీసం ఎన్నికల ప్రచారం నిర్వహించుకునేందుకు, కార్యకర్తలను కలిసేందుకు ఆసక్తి కనబర్చడం లేదు. దీంతో కార్యకర్తలు డోలాయమానంలో ఉన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్‌ను ఆశిస్తున్న ముగ్గురిలో ఎవరు అధికంగా అధిష్టానానికి ముడుపులు చెల్లిస్తారో వారికే టికెట్ కట్టబెట్టే అవకాశాలున్నట్లు తెలిసింది. నియోజకవర్గానికి ఉన్న స్థాయిని బట్టి ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కేటాయించేందుకు ఏకంగా రూ.25కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఓ రాష్ట్ర స్థాయి ప్రముఖనేత ఈ వ్యవహారాన్ని నడుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలే అనుకుంటున్నాయి. పార్టీ పరంగా చేయించుకున్న సర్వేలలో ఉత్తమ అభ్యర్థిగా తేలినా.. డబ్బులిచ్చేవారికే టికెట్ కేటాయించాలనే ప్రయత్నం చేస్తున్న నేతలపై సొంత పార్టీలో కార్యకర్తలు గుర్రుగా ఉన్నారు. అయితే ఒకవేళ డబ్బులిచ్చి టికెట్ పొందితే వారికి ఏ స్థాయిలో క్యాడర్ పనిచేస్తుందో.. లేదో..? అర్థం కాని పరిస్థితి. అంతేకాక ముగ్గురి లో ఒక్కరికి టికెట్ కేటాయించినా.. మిగతా వారు కలిసి పనిచే స్తారా? అన్నది సందేహంగానే మిగిలింది. నియోజకవర్గం వ్యా ప్తంగా ఒక్కో గ్రామంలో మూడు నుంచి నాలుగు గ్రూపులుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేస్తుండటం, వీరంతా కలిసి పనిచేస్తారన్న నమ్మకం లేకపోవడంతో కోట్లాది రూపాయలు ముడుపులు చెల్లించి టికెట్ పొంది గెలుస్తామా అనే సందేహం లో అభ్యర్థులు ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ రాజేం ద్రనగర్ టికెట్ కోసం బొర్ర జ్ఞానేశ్వర్, కస్తూరి నరేందర్, గౌరీ సతీష్ పేర్లు ఏఐసీసీకి చేరాయి. ఈ ముగ్గురిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సిట్టింగ్ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ విద్యావేత్త టికెట్ కోసం తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో ఒకరు రెండు పర్యాయాలు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని, మరోసారి తనకు అవకాశం కల్పిస్తే ఖచ్చితంగా గెలిచి తీరుతానంటూ పట్టుబట్టారు. తాను సిట్టింగ్ మున్సిపల్ చైర్మన్ కావడంతో ఆర్థికంగా, అన్నివిధాలుగా బాగున్నానని, క్యాడర్ అంతా తనవెంటే ఉందని అధిష్టానాన్ని ఒప్పించేందుకు ప్రయ త్నాలు సాగిస్తున్నట్లు తెలిసింది. కాగా ప్రముఖ విద్యాసంస్థల అధినేత గౌరీ సతీష్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా కొనసాగుతుండగా నియోజకవర్గంలో విద్యావంతులే అధికంగా ఉండటంతో తనకే టికెట్ కేటాయిస్తే ప్రత్యర్థికి గట్టి పోటీని ఇచ్చి విజయం సాధిస్తానంటూ అధిష్టానానికి విన్నవిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ ముగ్గురిలో ఎవరికి టికెట్ వరిస్తుందో తెలియక పార్టీ నాయకులు, క్యాడర్ తలలు పట్టుకుంటున్నారు. ఒకవేళ చివరి నిమిషంలో వీరిలో ఎవరికో ఒక్కరికి ఖచ్చితంగా టికెట్ కేటాయిం చినా.. మరో ఇద్దరు వారితో సమన్వయంతో కలిసి పనిచేస్తారా..? అనే సందేహాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే అధికార పార్టీ అభ్యర్థి ప్రచారాన్ని ముమ్మరం చేసి దూసుకుపోతుండటంతో.. కాంగ్రెస్ క్యాడర్ అయోమయంలో పడ్డారు.

## కాంగ్రెస్ టిక్కెట్ల కోస కుంపులాటలు

- అనుకూలమైన వారికి టిక్కెట్లు ఇప్పించేందుకు నాయకుల విశ్వ ప్రయత్నాలు
- ఇబ్రహీంపట్నం టిక్కెట్ విషయంలో రాజుకుంటున్న కుంపటి

హైదరాబాద్,అక్టోబర్11 :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టికెట్ కాంగ్రెస్ పార్టీలో తాజాగా మంటలు రేపుతున్నది. వాస్తవానికి భువనగిరి పార్లమెంటు పరిధిలోకి వచ్చే ఈ స్థానం నుంచి తనకు అనుకూలమైన నేతను బరిలోకి దించేందుకు చాలాకాలంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మర్రి నిరంజన్‌రెడ్డికి టికెట్ ఇప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మాజీ ఎంపీపీ అయిన నిరంజన్‌రెడ్డి గతంలో స్థానిక సంస్థలకు సంబంధించి వివిధ హోదాల్లో పని చేశారు. స్థానికంగానూ మంచి పట్టుందనేది ఆయన వర్గం వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి దాకా మల్‌రెడ్డి రంగారెడ్డికి అవకాశం ఇస్తూ వస్తున్నందున పార్టీ అధిష్ఠానం ఈసారి నిరంజన్‌రెడ్డికి ఇవ్వాలనేది కోమటిరెడ్డి వర్గీయుల వాదన. ఇందుకు సంబం ధించి కొన్ని ఉదాహరణలు కూడా వారు అధిష్ఠానం ముందు ఉంచుతున్నట్లు తెలిసింది. ఇదే అంశంపై ఇటీవల ఢిల్లీలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. మల్‌రెడ్డి కోసం రేవంత్ పట్టుబట్టగా.. నిరంజన్‌రెడ్డికి ఇవ్వాల్సిందే, నా పార్లమెంటు పరిధిలోనైనా కనీసం నాకు ప్రాధాన్యత ఇవ్వకపోతే ఎలాగంటూ కోమటిరెడ్డి భీష్మించుకు కూర్చున్నారు. ఈ క్రమం లో జరిగిన వాగ్వాదంలో కోమటిరెడ్డి అలిగి, అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. అనంతరం ఇబ్రహీంపట్నంలోని నిరంజన్‌రెడ్డికి ఫోన్ చేసి.. నీ పని నువ్వు చేసుకో! టికెట్ నీకే వస్తుందంటూ భరోసా కల్పించినట్లు తెలిసింది. దీంతో ప్రస్తుతం ఒకవైపు మల్‌రెడ్డి తనకే టికెట్ అంటూ ప్రచారం చేసుకుం టుండగా, మరోవైపు నిరంజన్‌రెడ్డి సైతం తనకే టికెట్ వస్తుందంటూ క్షేత్రస్థాయిలో తిరుగుతున్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ ఆశావహుల్లో మరో ఇద్దరు బీసీ నేతలు కూడా ఉన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి పార్లమెంటు నియో జకవర్గం పరిధిలో రెండు అసెంబ్లీ టికెట్లు బీసీలకు ఇస్తానని మాట ఇచ్చినందున, అందులో భాగంగా ఇబ్రహీంపట్నం టికెట్ తమకే ఇవ్వాలంటూ ఆ బీసీ నేతలు పట్టు బడుతున్నారు. ఇవన్నీ పరిణామాలతో నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, శ్రేణులు అయోమయంలో పడిపోయాయి. కాంగ్రెస్ తీరు మారేదా? పోయేదా? అంటూ శ్రేణులు రాజకీయంగా సర్దుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గత కొన్నిరోజులుగా కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు గణనీయంగా పెరిగాయి. నిత్యం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో అనేక గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకుంటున్నారు. 2009 ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మల్‌రెడ్డి రంగారెడ్డికి పార్టీ అవకాశం ఇచ్చింది. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు.2014 ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుంచి మల్‌రెడ్డికి అవకాశం ఇచ్చారు. అక్కడ కూడా ఆయన ఓటమి పాలయ్యారు.2018 ఎన్నికల్లో పొత్తులో భాగంగా ఇబ్రహీంపట్నం స్థానం టీడీపీకి పోయింది. అయినప్పటికీ మల్‌రెడ్డి రంగారెడ్డి పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించి.. బీఎస్పీ నుంచి బరిలో నిలిచారు. అయినా ఆ ఎన్నికలోనూ ఓడిపోయారు. ఇలా అనేకసార్లు పార్టీ అవకాశం ఇచ్చినా, ఇవ్వకున్నా మల్‌రెడ్డి పోటీలో నిలిచారని, కానీ ఇన్నాళ్లూ పార్టీని నమ్ముకొని.. సేవలందిస్తున్న వారికి అవకాశం ఇవ్వడంలేదనేది కోమటిరెడ్డితో పాటు ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. ఉండే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి.. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి మధ్య మరో వివాదం వచ్చి పడింది. ఇబ్రహీంపట్నం టికెట్ విషయంలో ఇద్దరు నేతల మధ్య పంతం పెరిగింది. మల్‌రెడ్డి రంగారెడ్డికే టికెట్ ఇప్పించేందుకు రేవంత్‌రెడ్డి హస్తినలో ప్రయత్నాలు చేస్తుండగా? తన పార్లమెంటు పరిధిలోకి వచ్చే నియోజకవర్గంలో నీ పెత్తనం ఏందంటూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్ అవు తున్నారు. దీంతో ఇటీవల హస్తిన వేదికగానే ఇద్దరు నేతల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. ముఖ్యంగా ఎవరికి వారు తగ్గేదేలే! అంటూ తమ వర్గం నేతల్ని ప్రోత్సహిస్తుండటంతో ఇబ్రహీంపట్నంలో ఎవరికి వారు తమదే టికెట్ అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. దీనికి తోడు మరో ఇద్దరు బీసీ నేతలు కూడా టికెట్‌ను ఆశిస్తుండటంతో 'ఇదేం గోలరా బాబూ' అనుకొని కాంగ్రెస్ శ్రేణులు కారెక్కుతున్నారు. అందుకే గత కొన్నిరోజులుగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో నిత్యం కాంగ్రెస్ నుంచి వలసలు కొనసాగుతున్నాయి.

## మంథనిలో దారుణం..

### మహిళా రేషన్ డీలర్ గొంతుకోసి హత్య

మంథని,అక్టోబర్11 : పెద్దపల్లి జిల్లా మంథనిలో దారుణం జరిగింది. రేషన్ డీలర్ గా పనిచేస్తున్న ఓ మహిళను అతికిరాతకంగా హత్య చేశారు దుండగులు. ఈ ఘటన జరిగి మూడురోజులు కావస్తున్న ఇప్పుడు వెలుగులోకి రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సోమవారం అర్ధరాత్రి జరిగిన ఈ హత్యపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బందెల రాజమణి మృతురాలిగా గుర్తించారు. మంథని మండల పరిధిలోని లక్ష్మీపూర్‌లో రేషన్ డీలర్‌గా బందెల రాజమణి పనిచేస్తున్నారు. రాజమణికి నలుగురు పిల్లలు. ఆమె భర్త నాలుగేళ్ల కిందటే చనిపోయాడు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ సంతోష్ అనే వ్యక్తితో బందెల రాజమణి పరిచయం ఏర్పడినట్లు తెలుస్తోంది. వీరిద్దరి మధ్య వివాహేతర సంబంధం ఉన్నట్లు సమాచారం. అయితే బందెల రాజమణికి సంతోష్ డబ్బులు ఇచ్చినట్లు సమాచారం. పైడాకుల సంతోష్ మంథని ఎరుకల గూడెంలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. సోమవారం ఏం జరిగిందో తెలియదు డబ్బుల విషయంలో బందెల రాజమణిపై సంతోష్ దాడిచేసినట్లు తెలుస్తుంది. అయితే సంతోష్ తన చేతిలోవున్న కత్తిని తీసుకుని బందెల రాజమణిపై దాడి చేశాడు. అతి కిరాతకంగా గొంతుకోసి పరారయ్యాడు. అయితే ఇంటికి వచ్చిన బందెల రాజమణి సోదరుడు ఇంటి తలుపులు కొట్టిన డోర్ తెరవకపోవడంతో దీంతో అతను అనుమానం వచ్చి తలుపులు బద్దలు కొట్టి లోనికి ప్రవేశించాడు. ఆమె విగతజీవిగా పడివుండటాన్ని చూసి షాక్ తిన్నాడు. సంతోష్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంతోష్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది. డబ్బు కోసమే హత్య చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే రాజమణి హత్యకు గల కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గాజా స్ట్రిప్ పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు

**1500కి పైగా మృతి, వేలల్లో క్షతగాత్రులు**

**అంధకారంలో గాజా పరిసర ప్రాంతాలు**

**ఇజ్రాయిల్‌పై మూడు వైపుల నుంచి దాడి.. పోరాడుతున్న ఐడీఎఫ్**

న్యూఢిల్లీ,అక్టోబర్11 : ఇజ్రాయిల్‌పై హమాస్ ఉగ్రవాదుల దాడి మిడిల్ ఈస్ట్ లో మరోసారి టెన్షన్ వాతావరణం తీసుకువచ్చింది. హమాస్ దాడుల వల్ల ఇప్పటి వరకు 1200 మందికి పైగా ఇజ్రాయిలీ పౌరులు మరణించగా.. పలువురు బందీలుగా చేసుకుని గాజాకు తీసుకెళ్లింది హమాస్. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్ తీవ్ర ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. హమాస్‌ని పూర్తిగా నాశనం చేసేదాకా విశ్రమించేది లేదని తేల్చి చెప్పింది. గాజా స్ట్రిప్ పై ఇజ్రాయిల్ వైమానికి దాడులను చేస్తోంది. మరోవైపు ఈ దాడుల్లో గాజాలో కూడా 1500కి పైగా మంది మరణించారు. ఈ యుద్ధం కారణంగా ఇప్పటి వరకు మరణాల సంఖ్య 3000 వేలకు చేరింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం గాజాలో ఉన్న ఏకైక విద్యుత్ కేంద్ర కూడా పనిచేయడం లేదని నివేదికలు తెలిపాయి. దీంతో గాజాలో అంధకారం అలుముకుంది. ఇప్పటికే ఆ ప్రాంతానికి నీరు, ఆహారం, ఇంధనం ఇలా ప్రతీ అవసరాన్ని ఇజ్రాయిల్ సైన్యం కట్ చేసింది.ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గల్లంట్ మాట్లాడుతూ, "విద్యుత్ ఉండదు, ఆహారం లేదు, ఇంధనం ఉండదు, ప్రతిదీ కట్ చేస్తామని" హెచ్చరించారు. అక్టోబర్ 7 హమాస్ దాడుల తర్వాత ఇజ్రాయిల్ గాజాలోని పలు ప్రాంతాలకు పూర్తిగా విద్యుత్‌ని నిలిపేసింది. తాజాగా పాలస్తీనా ఎన్‌క్లేవ్ లోని ఏకైక పవర్ స్టేషన్ పనిచేయడం ఆగిపోయింది. ఇప్పటికే గాజాలోని హమాస్ ఉగ్రవాదులతో సంబంధం ఉన్న ఇస్లామిక్ యూనివర్సిటీని ఇజ్రాయిల్ వైమానికదళం ధ్వంసం చేసింది. హమాస్ ఉగ్రవాదులు ఉంటున్న ప్రతీ ఇంటిని పేల్చేస్తోంది. హమాస్ మిలిటరీ వింగ్ చీఫ్ మహ్మద్ దయిఫీ ఇంటిని కూడా టార్గెట్ చేసింది ఇజ్రాయిల్. ఈ దాడిలో దయిఫే కుటుంబానికి చెందిన పలువురు మరణించినట్లు హమాస్ ధృవీకరించింది. మరోవైపు హమాస్ కి మద్దతుగా లెబనాన్ నుంచి హిజ్బుల్లా మిలిటెంట్లు, సిరియా నుంచి కూడా దాడులు జరుగుతున్నాయి. దీంతో ఇజ్రాయిల్ మూడు వైపుల నుంచి దాడులను ఎదుర్కొంటోంది. ఇజ్రాయిల్‌పై హమాస్ తీవ్రవాదులు శనివారం భీకరదాడులకు పాల్పడ్డారు. ఈ దాడులకు ప్రతీకారంగా గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) విరుచుకుపడుతోం ది.గాజాలోని ప్రముఖ భవనాలను బాంబులతో కుప్పకూలు స్తోంది. ఈ దాడులకు ప్రధాన సూత్రధారి, హమాస్ మిలిటరీ వింగ్ చీఫ్ మహ్మద్ దయిఫ్ ఇంటిని టార్గెట్ చేసింది ఇజ్రాయిల్. ఈ దాడిలో దయిఫ్ కుటుంబ సభ్యులు మరణించినట్లుగా హమాస్ ధృవీకరించింది. ఇప్పటి వరకు ఇరు వైపుల మరణాల సంఖ్య 3000ను దాటింది. ఇదిలా ఉంటే ఇజ్రాయిల్ మూడు వైపుల నుంచి ముప్పును ఎదుర్కొంటోంది. గాజా నుంచి ఇప్పటికే హమాస్ తీవ్రవాదులపై ఇజ్రాయిల్ పోరాడుతుంటే, ఉత్తరం నుంచి లెబనాన్, తూర్పు నుంచి సిరియా నుంచి పలు మిలిటెంట్ సంస్థలు హమాస్ కి మద్దతుగా పోరాటం కొనసాగిస్తున్నాయి. దీంతో ముప్పేల ముప్పుపై ఐడీఎఫ్ బలగాలు పోరాడుతున్నాయి. సిరియా వైపు నుంచి గోలన్ హైట్స్‌పైకి సిరియా దాడులు చేసింది. బుధవారం ఈ దాడుల్ని తిప్పికొట్టినట్లు ఇజ్రాయిల్ సైన్యం చెప్పింది. 1967లో ఇజ్రాయిల్ ఈ గోలన్ హైట్స్ ప్రాంతాన్ని ఆక్రమించుకుంది. మరోవైపు లెబనాన్ నుంచి హమాస్ మద్దతుదారులైన హిజ్బుల్లా మిలిటెంట్లు దాడులు చేస్తున్నారు. హమాస్ దాడులు మొదలైన తర్వాత తొలిరోజే హిజ్బుల్లా ఇజ్రాయిల్ పై దాడులు చేస్తోంది. తాజాగా లెబనాన్ నుంచి ఇజ్రాయిల్ పోస్టులపై ద్నాడలు జరిగాయి. మిలిటెంట్ గ్రూప్ యాంటీ ట్యాంక్ క్షిపణిని పేల్చేసింది. ఇలా మూడు వైపుల నుంచి ఇజ్రాయిల్ పోరాడుతోంది.

## మోస్ట్ వాంటెడ్ ఖలిస్తాన్ ఉగ్రవాది లఖ్బీర్ రోడ్ ఆస్తులు జప్తు

న్యూఢిల్లీ,అక్టోబర్11 : ఖలిస్తాన్ ఉగ్రవాదులు, మద్దతుదారులపై జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల ఖలిస్తాన్ ఉగ్రవాది, సిక్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే)చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నూకు సంబంధించిన, అతని కుటుంబం, సన్నిహితులకు సంబంధించిన ఆస్తుల్ని ఎన్ఐఏ జప్తు చేసింది. ఇదిలా ఉంటే తాజాగా బుధవారం ఖలిస్తాన్ మద్దతుదారు లఖ్బీర్ సింగ్ రోడ్ ఆస్తుల్ని జప్తు చేసింది.

పంజాబ్ లోని మోగాలో ఎన్ఐఏ దాడులు నిర్వహించిందవి. ఇంటర్నేషనల్ సిక్ యూత్ ఫెడరేషన్ (ఐఎస్‌వైఎఫ్) అధినేత అయిన లఖ్బీర్ సింగ్ రోడ్‌ని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదిగా గుర్తించింది. ఆర్డీఎక్స్ తో పాటు పలు ఆయుధాలు, పేలుడు పదార్థాల స్మగ్లింగ్ తో పాటు పలువురు కీలక నాయకులపై దాడి చేయడానికి కుట్ర పన్నిన కేసులో లఖ్బీర్ మోస్ట్ వాంటెడ్ గా ఉన్నాడు. పంజాబ్ లో విద్వేషాలను పెంచుతున్నాడు.లఖ్బీర్ సింగ్ ప్రముఖ ఖలిస్తానీ ఉద్యమకారుడైన జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలేకు మేనల్లుడు. ప్రస్తుతం చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం కింద చర్యలు తీసుకోవాలని ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాల మేరకు కేంద్ర ఏజెన్సీ రోడ్ ఆస్తులను జప్తు చేసింది. ఎన్ఐఏ, పంజాబ్ పోలీసులు కలిసి రోడ్ పూర్వీకుల గ్రామంలోని 11 ఆస్తుల్ను జప్తు చేసింది.

prajamantalau daily pages (12-10)_times of varha main (13-2).qxd 10/12/2023 4:52 AM Page 4



# ఆయుష్ పీజీ వైద్య ప్రవేశాలకు నోటిఫికేషన్

**హన్మకొండ అక్టోబర్ 11 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలోని ఆయుష్ పీజీ వైద్య సీట్ల భర్తీకి కాళోజి నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏఐఏపిజిఈటీ-2023 పరీక్షలో అర్హత సాధించిన వారు దరఖాస్తుకు అర్హులని తెలిపారు. పీజీ ఆయుర్వేదం, హెూమియో, యునానీ కోర్సుల్లో 'కన్వీనర్ కోటా' సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్‌లో ఈ నెల 11 వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 17వ తేదీన సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నాట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకై యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు విడుదల చేసిన ప్రకటనలో తెలిపాయి.

# బాలికలకూ చట్టాలు, హక్కులు ఉన్నాయి





**మెట్టుపల్లి అక్టోబర్ 11 (ప్రజామంటలు):** ఈనాటి బాలికలకూ, విద్యార్థినిలకు చట్ట పరమైన అనేక హక్కులు ఉన్నాయని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ అధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలల్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోజు రోజుకి సమాజంలో పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, నేరాల నుండి ముక్కుపచ్చలారని బాలికల్ని మనం రక్షించుకోవాల్సిన అవసరం ఉందాన్నారు. బాలికలపై నేరాలకు పాల్పడేవారిని శిక్షించడానికి అనేక చట్టాలు, రాజ్యాంగ పరమైన రక్షణ చర్యలు ఉన్నాయన్నారు. బంధువులు, స్నేహితుల రూపంలో మాయమాటలు చెప్పేవారి పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలకి ప్రయత్నించే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలు లేని సమాజం కోసం ఉపాధ్యాయులు, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సంస్థలు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం బాల్యవివాహాలపై విద్యార్థుల చేత మెజిస్ట్రేట్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మెజిస్ట్రేట్ ని ఉపాద్యాయ వర్గాలు శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు ఒజ్జెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తెడ్డు ఆనంద్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బక్కూరీ రమేష్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, రాంపల్లి జగన్, కడారి యుగంధర్, ప్రధాన ఉపాధ్యాయురాలు కొండ కనకతార, ఉపాధ్యాయులు పసునూరి మోహన్, వెంకటగిరి, మారుతి ప్రసాద్, శివప్రసాద్, దామోదర్, జ్ఞానేశ్వర్, రజని, రాధిక , సవిత, జ్యోతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 23నే విజయదశమి (దసరా)



**కోరుట్ల అక్టోబర్ 11 (ప్రజామంటలు):** విజయ దశమి (దసరా) పండగ విషయంలో కొంత సందిగ్ధం నెలకొన్న సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ విద్వత్ సభ ప్రకటించిన అక్టోబర్ 23వ తేదీన విజయ దశమి దసరా జరుపుకోవాలని జగిత్యాల జిల్లా తాటిపెల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో పాల్గొన్న దూప, దీప నైవేద్య అర్చక వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి, డీడీ ఎన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏటూరి ఆంజనేయ చారీ మాట్లాడుతూ.. అక్టోబర్ 15నుండి దుర్గ శరన్నవరాత్రులు ప్రారంభం అవుతున్నాయని అక్టోబర్ 23 శ్రవణ నక్షత్ర యుక్త దశమి ఉన్నందున ఆరోజే దసరా ఉత్సవాలు జరుపుకోవాలని పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీడీఎన్ అర్చకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయాలి

## సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్

## (రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి అక్టోబర్ 11 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక 9 ఏళ్లలో కేసిఆర్ నేతృత్వం లోని తొలి మలి ప్రభుత్వాలు దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి సాధించిందని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. లెక్కకు మించిన సంక్షేమ పథకాలను, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాల్సిన గురుతర బాధ్యత పార్టీ నేతలపై ఉందన్నారు. శాసనసభ ఎన్నికల షెడ్యూలు విడుదల అయిన తర్వాత ధర్మపురిలో బుధవారం ధర్మపురిలో మంత్రి కొప్పుల పార్టీ ప్రజా ప్రతి నిధుల, నాయకుల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ, ప్రజా ప్రతి నిధులు, నాయకుల సమన్వయ సమావేశానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్ పార్టీని, నేతలను బద్నామ్ చేయాలని చూస్తున్నాయని, వారి ప్రయత్నాలను వమ్ము చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అర్థం అయ్యేలా వివరిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలని పార్టీ శ్రేణులకు మంత్రి కొప్పుల పిలుపు నిచ్చారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజల సహకారం లేనిదే గెలుపు ఉండదని. ఇందు కోసం కలిసి కట్టుగా ఉండాలని కోరారు. నియోజకవర్గంలో ప్రారంభించిన ప్రజా ఆశీర్వాద యాత్రలకు మంచి స్పందన, ఆదరణ లభించిందని, అన్ని గ్రామాల్లో యాత్ర చేపడతామన్నారు. నవంబర్ 2న ధర్మ పురి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచార సభ ఉంటుందని చెప్పారు. నియోజకవర్గం లోని ప్రతి మండలం, పల్లె పల్లె నుంచి భారీగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. త్వరలోనే ఇంటింటికి ఈశ్వరన్న కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఇంటిఇంటికి వివరిస్తామన్నారు. గడిచిన పదేళ్ళ కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రజలు మరోసారి బీఆరెఎస్ కు పట్టం కట్టెందుకు సిద్ధంగా ఉన్నారని పార్టీ శ్రేణులు చెప్పారు. ప్రతిపక్ష పార్టీ నేతలు ఎన్ని హామీలు ఇచ్చిన నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. సమావేశంలో పాల్గొన్న పార్టీ శ్రేణులను మంత్రి స్వయంగా దగ్గరకు వెళ్ళి ఆప్యాయతతో పలుకరించి, విజయానికి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేపట్టాలని మంత్రి కొప్పుల కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పదాధికారులు, మున్సిపల్ ఛైర్మన్, వైస్ చైర్మన్, ఏడు మండలాల జెడ్పీటీసీలు, యంపిపిలు, యంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉప సర్పం చ్‌లు, సింగిల్ విండో చైర్మన్ లు, పార్టీ మండల అధ్యక్షులు, మండల, గ్రామ, అనుబంధ సం ఘాల అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, రైతు బంధు సమితి సభ్యులు, కో ఆప్షన్ లు, యూత్, మహిళ ఆర్గనైజేషన్ సభ్యులు, క్లస్టర్, లీగల్, అడ్వైజరీ సభ్యులు పాల్గొన్నారు.



# కళాశాలలో మొక్కలను నాటిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు




**కోరుట్ల అక్టోబర్ 11 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం రోజున స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ నేతృత్వంలో స్థానిక జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం అధికారి కే. వేంకయ్య ఆధ్వర్యంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మొక్కలు నాటటానికి కావలసిన గుంతలను గడ్డ పారలతో తవ్వి,ఆ మొక్కలను నాటారు. అనంతరం మొక్కల సంరక్షణ కోసం కట్టెలను అమర్చి, వాటి చుట్టు ప్లాస్టిక్ జాలీలను అమర్చారు. అనంతరం ఆ చెట్లకు నీళ్లు పోసి, పరిశుభ్రంగా ఉంచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత విద్యార్థుల పైనే ఉందని అన్నారు. నాటిన మొక్కలను ప్రతీ ఒక్క విద్యార్థి, తమ చెట్టులాగా భావించాలని, అదే విధంగా ఆ చెట్టును సంరక్షించే బాధ్యతను ఒక్కొక్క విద్యార్థి తీసుకోవాలని స్థానిక ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే. వేంకయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల సహాయ ఆచార్యులు రాజేందర్, లెక్చరర్లు గట్టయ్య, అంజయ్య, గణేష్ లతోపాటు బోధనేతర సిబ్బంది బాబు, లక్ష్మీనర్సయ్య, భూలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చందన, సాయిబాబా, సిద్ధూ, మధుర వాణి, రవీనా తదితరులు పాల్గొన్నారు.




# అయిలాపూర్ రక్తస్రావంతో వివాహిత మృతి



**కోరుట్ల రూరల్ 11 (ప్రజామంటలు):** మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన నల్ల మౌనిక (23) అనే వివాహిత మంగళవారం రాత్రి రక్తస్రావంతో మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నల్ల విశాల్ తో నాలుగేళ్ల క్రితం మౌనిక ప్రేమ వివాహం చేసుకుంది. ఈ క్రమంలో వారికి ఒక కుమారుడు 3 సంవత్సరాలు, ఒక కుమార్తె 5 నెలలు సంతానం కలిగింది. అయితే మంగళవారం రాత్రి రక్తస్రావం అధికంగా కావడం వల్ల మౌనిక మృతి చెందినదని, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ తెలిపారు.

# గురుకులాల భద్రత మన బాధ్యత

## మన బిడ్డల బంగారు జీవితాలకు బాటలు వేద్దాం..

## టి.జి.పి.ఎ. రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)



**జమ్మికుంట అక్టోబర్ 11 (ప్రజామంటలు):** లక్ష్యంగా చేసుకొని ముందడుగు వేస్తు వస్తున్న %ట-ూూ% సంఘం, సంఘం బలోపేతం చేస్తూ గురుకులాల్లో చదువుకునే మన బిడ్డల బంగారు భవష్యత్తుకు బాటలు వేయడానికి సామాజిక సేవా రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం, గురుకులాల అధికారుల అనుబంధంతో ముందుకు వస్తున్నామనీ తెలిపారు, అదే విధంగా సామాజిక సమస్యలపై నిరంతరంగా టి.జి.పి.ఎ. సంఘం పోరాడనున్నట్లు తెలిపారు. కావున ఆసక్తి గల తల్లిదండ్రులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీలు ఎన్నుకోనున్నట్లు అంబాల ప్రభాకర్ (ప్రభు) తెలిపారు. ఈ మేరకు ఈనెల అక్టోబర్ 12వ తేదీన ఉదయం 10 గంటలకు. ఉమ్మడి కరీంనగర్ జల్లాలోని కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల కమిటీలు వేస్తామని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల పేరెంట్స్ కు టీజీ పిఏ లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. జిల్లా కమిటీ ఎన్నికైన తొలి కార్యవర్గ సమావేశం కరీంనగర్ ప్రెస్ భవన్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పూర్తి వివరాలను మీడియా సమావేశంలో వెల్లడిస్తామని వివరించారు .ఈ ఎన్నికకు రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) పరిశీలకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి గురుకులాల పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా పంతటి రవీందర్



**జమ్మికుంట అక్టోబర్ 11 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు (ఎంపీ )ఆర్ కృష్ణయ్య గారి ఆదేశాల మేరకు జాతీయ కార్యదర్శి మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ గారి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో నియోజకవర్గ కమిటీ వేయడం జరిగినది జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా పంతాటి రవీందర్‌కు నియామక పత్రము అందజేయడం జరిగినది హుజురాబాద్ నియోజకవర్గం మైనార్టీ కన్వీనర్ ఎంఎ రషీద్ కు జమ్మికుంట మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కాటం తిరుపతి, ప్రధాన కార్యదర్శిలుగా కోడూరి లక్ష్మణ్ , సామడి కొమురయ్య, ఉపాధ్యక్షులుగా బండి చంద్రమౌళి, కార్యదర్శిగా కొండిల్ల విష్ణు, సహాయ కార్యదర్శిగా ముత్యాల శ్రీను, మండల సోషల్ మీడియా ఇన్చార్జి తడి కొప్పుల రాకేష్,ప్రచార కార్యదర్శిగా అప్పల సదానందం,కార్యవర్గ సభ్యులుగానిడిగొండ శ్రీనివాస్,రాస మల్ల రాములు లకు నియామక పత్రాలు అందజేయడం జరిగినది ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆది మల్లేష్ం పటేల్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి యాదయ్య జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చుక్కల గంగాభవాని జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, కరీంనగర్ నగర అధ్యక్షులు అనుమాస నితిన్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్ జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలు ఇటికాల స్వరూప మండల ఉపాధ్యక్షురాలు టంగుటూరి సుజాత, బీసీ సంక్షేమ సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ఎం.సి.హెచ్. లో 103వ రోజు అన్న ప్రసాద వితరణ

## కన్న అశోక్ స్మారకార్థం

## గాయినీ ఆదర్శినీ పుట్టిన రోజు సందర్భంగా దాతల వితరణ

**జనగామ అక్టోబర్ 11 (ప్రజామంటలు):** లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ 320ఎఫ్ జిల్లా ఆద్వర్యంలో జనగామ ఎం సి. హెచ్. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రసాద వితరణ 103 వ రోజు తక్షణ పూర్వ జిల్లా గవర్నర్, లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ చార్టర్ అధ్యక్షుడు కన్న పరశురాములు జ్యేష్ట పుత్రుడు కీ.శే. కన్న అశోక్ జయంతి సందర్భంగా కన్నా కుటుంబ సభ్యులు, గాయిని ఆదర్షిని పుట్టిన రోజు సందర్భం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ పాలకుర్తి సేవాభారతి వితరణ చేసినట్లు కార్యక్రమ నిర్వహణ కో ఆర్డినేటర్ జైన రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు మాట్లాడుతూ.... ప్రతిరోజూ క్రమం తప్పకుండా ఆసుపత్రిలోని అవసరార్తులకు ఉదయమే అల్పాహారం వితరణ చేయడం అభినందనీయన్నారు. ఇప్పటివరకు వితరణలో భాగస్వాములైన క్లబ్ ల నాయకులు, పాల్గొని సేవ చేస్తున్న లయన్స్ సభ్యుల సేవానిరతిని కొనియాడారు. ఈ మహత్కార్యం శాశ్వత పథకంగా రూపుదిద్దుకుని కొనసాగించే ప్రయత్నం చేయుటకు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్న రీజియన్ చైర్మన్ లు కదిరే రాజశేఖర్ రెడ్డి, రాపాక విజయ్ లు ముందుకు రావాలని కోరారు. ఇంకా ఈ కార్ర్యమంలో కార్యక్రమ నిర్వహణ క్లబ్ సూర్య అధ్యక్షుడు రవి నాయక్, సభ్యులు సి.



హెచ్. రవీందర్ రెడ్డి, నల్ల యాదగిరి, ఈ రోజు వితరణ చేసిన క్లబ్ జనగామ ఆబాద్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు, కోశాధికారి వి. ప్రవీణ్ సేవా బాధ్యత క్లబ్ జనగామ బి. బాయిజ్ అధ్యక్షుడు లాగిషెట్టి కిశోర్, కార్యదర్శి కన్న శ్రీనివాస్, కె .బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాసిమిత్ర లేబర్ యూనియన్

# యూఏఈ దుబాయ్ అధ్యక్షునిగా బత్తిని రాజా గౌడ్

**హైదారాబాద్ అక్టోబర్ 11 (ప్రజామంటలు):** యూఏఈ దుబాయ్ శాఖ అధ్యక్షులుగా వెల్లుల్ల గ్రామ వాసి బత్తిని రాజా గౌడ్ ను నియమిస్తూ బుధవారం ఈమెయిల్ ద్వారా నియామక ఉత్తర్వులను ప్రవాసి మిత్రా లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల అందజేశారు. ఆయన ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి సాయిండ్ల రాజారెడ్డి మాట్లాడుతూ వలస కార్మికుల హక్కులు, సంక్షేమం పట్ల ఉన్న నిబద్దత,పట్టుదల వల్ల ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్‌లో చేరి యూఏఈ దుబాయ్ అధ్యక్షుడిగా కార్మికుల కోసం పని చేయాలన్నారు, గల్ఫ్ కార్మికుల సంక్షేమం మరియు హక్కుల కోసం నిరంతరం రాజా గౌడ్ పోరాడాలన్నారు. ప్రజలు బ్రతుకుదెరువు కోసం అంతర్గత వలసలు (ఒకరాష్ట్రం నుండి మరొకరాష్టం మరియు ఒకజిల్లా నుండి మరొకజిల్లా), అంతర్జాతీయ వలసలు (మన దేశం నుండి ముఖ్యముగా గల్ఫ్ దేశాలకు) ఉద్యోగం, ఉపాధికోసం వెళుతుంటారు. సురక్షితమైన, చట్టబద్ధమైన వలసల కోసం ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ మరియు ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు కలిసి యూఏఈ దుబాయ్ లలో నిర్వహించే అవగాహన, చైతన్య కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ముందుకు సాగాలన్నారు. స్వదేశ్ పరికి పండ్ల రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతు:ప్రవాసి మిత్ర



లేబర్ యూనియన్ అనే కార్మిక సంఘం భారత కార్మిక సంఘాల చట్టం 1926 ప్రకారం రిజిస్టర్ చేయబడి, అంతర్జాతీయ స్థాయిలో భవన నిర్మాణ రంగ, వలస కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటంలో ముఖ్య భూమిక వహిస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూమ్ సమావేశంలో యూనియన్ నాయకులు అబ్దుల్ సాజిద్, నల్లాల జైపాల్,తోట రమేశ్ పటేల్, కంఠం రాజ్ కుమార్ పాల్గొన్నారు.




జగిత్యాల, నిర్మల్ జిల్లాల మధ్యలో ఉన్న ఓబులాపూర్ చెక్ పోస్ట్ ను ప్రారంభించిన జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గిడి భాస్కర్

prajamantalau daily pages (12-10)_times of varha main (13-2).qxd 10/12/2023 4:52 AM Page 5



# దళిత బంద్ ఆపుతున్నానని

# తప్పుడు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## మండల కార్యాలయాలు బుగ్గారం నడిబొడ్డున నిర్మిస్తాం

## డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**బుగ్గారం అక్టోబర్ 11 (ప్రజామంటలు):** నేను దళిత బందును ఆపుతున్నానని బుగ్గారం మండలానికి చెందిన కొందరు బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం జరుగుతుందని, వాటిని ప్రజలు నమ్మవద్దని జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అర్హులైన పేదవారికి అందరికీ దళితబందు ఇవ్వాలని మేము డిమాండ్ చేయడం జరిగిందని వివరించారు. బుధవారం ఆయన బుగ్గారం మండల కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మణ్ కుమార్ మండల నాయకులతో కలిసి ప్రతి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, ప్రతి ఇంటికో ఉద్యోగం ఇస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమిని ఇస్తానని ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చి, ఇప్పుడు అట్టి హామీని విస్మరించారని అన్నారు. ఒక మంత్రి హోదాలో ఉన్న కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గానికి, బుగ్గారం మండలానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు అనేవి గ్రామసభ నిర్వహించి ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలన్నారు. కానీ బుగ్గారం మండలంలో మాత్రం మంత్రి కొప్పుల ఈశ్వర్, వారి పార్టీ అనుచరులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. మిల్లర్ల చేతిలో ఈ ప్రాంత రైతాంగం దోపిడీకి గురవుతున్నా మంత్రి కనీసం స్పందించలేదని ఎద్దేవా చేశారు. దళిత బంధు, బిసిబందు, మైనార్టీ బందు, గృహలక్ష్మి లాంటి ఆశలు చూపెట్టి ఇతర పార్టీలకు చెందిన నాయకులను, కార్యకర్తలను తన పార్టీలోకి తీసుకోవడం తప్ప మంత్రి పేద ప్రజల గురించి ఎప్పుడు ఆలోచించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 5వందలకే సిలిండర్, రైతులకి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు అదనంగా 500 రూపాయల సహాయం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు, ప్రతి మహిళకు చేయూత కింద 4వేల రూపాయల ఆర్థిక సహాయం, రేషన్ కార్డుల పంపిణీ నిరంతరంగా కొనసాగింపు ఉంటుందన్నారు. ఇంటి నిర్మాణం కోసం 5లక్షల ఆర్థిక సహాయం, రైతులకు ప్రతి సంవత్సరం 15 వేల రూపాయలు, కౌలు రైతులకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం, ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బుగ్గారం మండలంలో ప్రజాభిప్రాయానికి అనుగుణంగా మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ మోసపూరిత మాటలను ప్రజలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్, మండల యూత్ అధ్యక్షుడు తిరుపతి, చిన్న నర్సగౌడ్, కుమ్మరి రాజన్న, నగునూరి శ్రీనివాస్, బిసగోని వినోద్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సీగిరి అంజిత్, విజయ్, రాజు, అహ్మద్ షరీఫ్, కైలాసం, కొడిమ్యాల రాజన్న, శ్రీధర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు



**తరిగొప్పుల అక్టోబర్ 11 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి శ్రీ సమ్మక్క సారలమ్మ గిరిజన విశ్వ విద్యాలయాన్ని, నరేంద్ర మోడీ ప్రకటించిన నేపథ్యంలో మండలం నుండి బిజెపి శ్రేణులు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడంలో భాగంగా అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రామ్కోటి నాయక్, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మచారి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎడెల్లి రామ నర్సింహారెడ్డి, అధ్యక్షులు ధరావత్ బిక్షపతి నాయక్, సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్ మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్ కొన్నె రాజు, అల్వతి నాయక్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు కావటి రాజు, బూత్ అధ్యక్షులు బెల్లం రమేష్, జరుకుల లక్పతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీ అయినట్టు మెసేజ్ కానీ బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు మాత్రం లేవు



**చిల్వూర్ అక్టోబర్ 11 (ప్రజామంటలు):** మండల పరిధిలోని మల్కాపూర్ బ్యాంకులో దాదాపు7 గ్రామాలకు సంబంధించిన 5000 మంది రైతులకు రైతు రుణమాఫీ అయినట్టు మెసేజ్ వచ్చింది కానీ బ్యాంకు అకౌంట్లో మాత్రం డబ్బులు లేవు దీంతో ఆగ్రాయించిన రైతులు బ్యాంకుకు తాళం వేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు పక్షాన వారికి మద్దతు తెలుపుతూ స్థానిక బ్యాంకు మేనేజర్ తో మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రైతుల పక్షాన డిమాండ్ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి సింగపురం ఇందిర, అనంతరం రైతుల ఉద్దేశించి శ్రీమతి సింగపురం ఇందిర మాట్లాడుతూ.. కేసిఆర్ ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుండి ఇప్పటి వరకు రైతులకు రుణమాఫీ చేయకుండా ఇప్పుడు రైతులను మళ్లీ మోసం చేయడం కొరకు రైతు రుణమాఫీ చేసినట్టు ప్రకటన చేసి ఆయా రైతులకు సంబంధించిన మొబైల్ లకు రుణమాఫీ అయినట్టు మెసేజ్ పంపించి కానీ అకౌంట్లలో డబ్బులు వేయకపోవడం ఇది దుర్మార్గమైన చర్య చివరికి రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులకు గురి కావడం ఇది ముమ్మాటికి కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యమే ఆనాడు కాంగ్రెస్ హయాంలో రైతులకు విత్తనాలు మరియు పిచికారి పంపులు వ్యవసాయ పనిముట్లు కలలకు పరుదలు సబ్సిడీ ద్వారా ఇచ్చి ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే ప్రభుత్వానిదే ఇక్కడ సన్నకారు రైతులు పనిచేసే వ్యవసాయ భూమి సరిపోక భూమిని కౌలు తీసుకొని చేస్తున్నారు, వీళ్లకు కవులు మరియు రైతుబంధు రెండు కోల్పోతున్నారు ఎరువులకు క్రిమిసారక మందులకు అధిక ధరలు చెల్లించి అప్పుల పాలయి ఉన్న రెండు ఎకరాల భూమిని అమ్ముకోవాల్సి వస్తుంది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షుడు అనుబంధ సంఘాల అధ్యక్షుడు కిసాన్ సెల్ విభాగము మరి ఏడు గ్రామాలకు సంబంధించిన రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు




**జగిత్యాల అక్టోబర్ 11 (ప్రజామంటలు):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల జాతీయ సేవా పథకం, మహిళా సాధికారత విభాగం,ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్మెంట్ సెల్ , ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై సత్యనారాయణ మాట్లాడుతూ మన ఆడబిడ్డలం దరిని చల్లగా బతుకుమని దీవనలిచ్చే గొప్ప వారసత్వ జీవనానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ లో ప్రకృతిని పూలను పూజించే గొప్ప తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబించే తత్త్వం కలిగి ఉందని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడి ఆడుతూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వరూప రాణి, ఏ. జ్యోతిలక్ష్మి జగిత్యాల జిల్లా ఎన్ఎస్ ఎస్ నోడల్ అధికారి డాక్టర్ పడాల తిరుపతి, కళాశాల ఎన్ఎసెస్ సమన్వయకర్తలు మల్లారం శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ జమున, డాక్టర్ హర్ జ్యోత్ కౌర్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మస్రూర్ సుల్తానా, రహీమ్, చంద్రయ్య, స్వరూప రాణి, ఏ. జ్యోతిలక్ష్మి, ఆర్. శ్రీనివాస్, శంకరయ్య, మానస, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సత్య ప్రకాష్ తదితర ఉపన్యాసక బృందం బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు





**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 11 (ప్రజామంటలు):** మండల పరిధిలోని వర్ష కొండ గ్రామంలో నాబర్డ్ వారి సహకారంతో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఇబ్రహీంపట్నం శాఖ వారి ఆధ్వర్యంలో కళాజాతి బృందం వారిచే ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు ను నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ పలు రకాల లోన్ల గురించి, బ్యాంకు పథకాల గురించి, సైబర్ నేరాలపై బ్యాంకు డిపాజిట్ ల గురించి, రైతులకు మహిళా సంఘాలకు అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవి వర్మ, గ్రామ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, ఎంపీటీసీ మండల ఫారం అధ్యక్షుడు పోనుకంటి చిన్న వెంకటి, దోమకొండ చిన్న రాజన్న, తోకల శేఖర్, రామగిరి శేఖర్, శివకుమార్, పెద్దలు, ముత్తన్న, మహిళా సంఘ సభ్యులు, బిఎల్వోలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ చెక్పోస్ట్ ఏర్పర్చిన జగిత్యాల ఎస్పీ భాస్కర్





**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 11 (ప్రజామంటలు):** రాబోతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బండ లింగాపూర్ సరిహద్దు గడి హనుమాన్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా పోలీస్ చెక్పోస్ట్ ను ఎస్పీ జగిత్యాల ఏ భాస్కర్ గారు ప్రారంభించినారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రం జడ్పీహెచ్ఎస్ లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్

# ఇల్లందకుంట, వీణవంక బిఎస్పీ మండల అధ్యక్షుల ఎంపిక



**జమ్మికుంట అక్టోబర్ 11 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇల్లందకుంట మండలం బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా మంద శివ శంకర్ ను, ఉపాధ్యక్షులుగా రేణిగుంట్ల రంజిత్ ను, మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. వీణవంక మండల అధ్యక్షుడుగా కొంగల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు మూగ శేఖర్, ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ మేకల రవీందర్, జిల్లా కార్యదర్శులు అసెంబ్లీ ఇంచార్జ్ లు మారేపల్లి మొగిలయ్య, వాసాల రామస్వామి, అసెంబ్లీ అధ్యక్షులు బండారి సదానందం, కరీంనగర్ జిల్లా మహిళా కన్వీనర్ మిడి దొడ్డి స్వప్న తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**కొడిమ్యాల అక్టోబర్ 11 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సంద్రాల్ల పల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలు పేర్చి, బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆడి, నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు స్వర్ణ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బి.ఆర్.ఎస్. పార్టీ మాయ మాటలు ప్రజలు నమ్మేరోజులు పోయాయి

## కొమ్మూరి ప్రతాపరెడ్డి



**జనగామ అక్టోబర్ 11 (ప్రజామంటలు):** బి.ఆర్.ఎస్. పార్టీ మాయ మాటలు ప్రజలు నమ్మే రోజులు పోయాయని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగి ఇప్పటికీ 10 పది సంవత్సరాలుగా చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తా అంటే నమ్మే పరిస్థితిలో జనాలు లేరన్నారు. 2014 ఎన్నికలలో, 2018 ఎన్నికలలో బి.ఆర్.ఎస్. పార్టీ ఇచ్చిన హామీలు ఏమైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. హరీష్ రావు చేర్యాల రెవిన్యూ డివిజన్ చేస్తానని నువ్వు ఇచ్చిన హామీ ఏమైందన్నారు. దళితులకు మూడేకాల భూమి ఎటు పాయే, కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు నోసుకోకుండా పాయే, డబల్ బెడ్ ఇల్లు పేదోని ఇంటి కల, కలగానే మిగిలిపోయాయని అన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తా అని మోసం చేసింది ఎవరని, రైతులకు ఉచిత ఎరువులు ఇస్తా అని మోసం చేసింది మీరు కాదా అన్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పంట నష్టం ఇంతవరకు ఇవ్వకుండా మోసం చేసింది ఎవరు అని అన్నారు.నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగుల మోసం చేసింది ఎవరు? ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నిలిపివేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడింది మీరు కాదా? అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల నుంచి ప్రజలను మాయ మాటలతో మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని, మాయ మాటలు నమ్మేస్థితిలో ప్రజలు లేవు ప్రజలు చైతన్య అయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను చూసి టిఆర్ఎస్ ప్రభుత్వానికి గుబులు పుట్టి ఓటమి భయముతో ప్రజలను మభ్యపెట్టి తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ పోతున్నారు అని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందచేసిన మంత్రి



**సనత్ నగర్ అక్టోబర్ 11 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ కు చెందిన ఎం. నాగరాజు భార్య శ్వేత వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ ఒక లక్షా 50 వేల మంజూరీ పత్రాన్ని మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ బాధిత కుటుంబ సభ్యుడు బాబురావుకు అందచేశారు. గత కొంతకాలంగా శ్వేత అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్యానికి ఆర్థిక సాయం కోసం స్థానిక డివిజన్ బీ.ఆర్.ఎస్ ప్రెసిడెంట్ ఎల్.వెంకటేశన్ రాజు ను బాధితులు సంప్రదించారు. వెంటనే రాజు మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన మంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ ను ఇప్పించారు. ఆర్థికంగా ఆదుకున్న మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, చొరవతీసుకున్న డివిజన్ ప్రెసిడెంట్ వెంకటేశన్ రాజుకు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. పార్టీ నాయకులు అంగముత్తు శ్రీనివాస్, నాగులపల్లి మల్లేశం, ఎం.శ్రీనివాస్, కొత్తూరు వెంకటేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

# 'గుమ్మగుమ్మ గుమ్మడిల్ల' జానపద గీతం డీజే వర్షన్ చిత్రీకరణ



**జనగామ అక్టోబర్ 11 అక్టోబర్ 11 (ప్రజామంటలు):** ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలోని జేఎస్కే ట్యూన్స్ యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేసిన సరికొత్త జానపద గీతం గుమ్మ గుమ్మ గుమ్మడిల్లా పాట కొద్ది రోజులోనే భారీ స్థాయిలో ప్రజాధరణ పొందింది. అదే నూతన ఉత్సాహంతో జేఎస్కే ట్యూన్స్ బృందం గుమ్మడిల్ల పాటను డీజే వర్షన్ తో మళ్లీ చిత్రీకరిస్తున్నట్లు జేఎస్కే ట్యూన్స్ అధినేత చిలుమోజు సాయికిరణ్ జనగామలో బుధవారం తెలిపారు. పాట జనగామ పరిసర ప్రాంతంలోని మల్లన్న గండి రిజర్వాయర్, ఖిలాషాపూర్ కోట, బతుకమ్మకుంటలో చిత్రీకరించామని చెప్పారు.ఈ పాటలో పవన్ తేజ, లయమౌనిక, మెయిన్ లీడ్ గా వ్యవహరించారు. సైడ్ డాన్సర్స్ గా ప్రశాంతి, హరీష, అచల, రాకేష్ హర్ష నృత్యాలు చేసారు. ఈ పాట రచన చిలుమోజు సాయికిరణ్, చాయగ్రహణం ప్రవీణ్ బుజ్జి, స్క్రీన్ ప్లే కొరియోగ్రాఫర్ విజయం పన్నీరు, అసిస్టెంట్ కెమెరా మహి. ఈ షూటింగ్‌లో బబ్లు జాన్, నర్సింగ్ రావు డీజే సాయి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (12-10)_times of varha main (13-2).qxd 10/12/2023 4:52 AM Page 6



## పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన బెల్టు షాపులు

### వాటిని నియంత్రించి అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి



**జనగామ అక్టోబర్ 11 (ప్రజామంటలు):** జనగామ జిల్లా వ్యాప్తంగా మద్యం మాఫియాను అరికట్టడంలో ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు పుట్టుకోస్తున్నాయని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. బుధవారం సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లాకార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సజావుగా జరగాలంటే ముందు గ్రామాలలో బెల్ట్ షాపులను నియంత్రంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, పోతుకునూరి ఉపేందర్, నాయకులు దూసరి నాగరాజు, ధర్మ బిక్షం, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల చిన్న సోమయ్య మృతి

### బియ్యం అందజేసిన ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య



**జనగామ అక్టోబర్ 11 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నేలపోగుల వాసి ఆకుల చిన్న సోమయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా నేలపోగుల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి 100 కేజీల బియ్యాన్ని సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య అందజేసారు. గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్, ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు, గ్రామ కార్యదర్శి గోలనకొండ నాగరాజు, యూత్ గౌరవ అధ్యక్షులు ఆకుల సాయి ప్రసాద్, యూత్ ఉపాధ్యక్షులు పన్నీర్ అరుణ్, మాజీ యూత్ అధ్యక్షులు ఆవుల ఆరిష్, కందగట్ల భాస్కర్, సీనియర్ నాయకులు గోగు కొమురయ్య, కాళీ ఐలయ్య, వడ్లకొండ సత్తయ్య, భాస్కర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజా గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 11 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలోని మోత్కూరి రాజేశ్వర్, రాజేందర్, నారాయణ, సత్యం తండ్రి మోత్కూరి రాజా గౌడ్ రెండు రోజుల క్రితం అనారోగ్య కారణంగా చనిపోయారు. వారి కుటుంబ సభ్యులను కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు పరామర్శించారు. రాజా గౌడ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, నాయకులు ఏలాల దశరథ్ రెడ్డి, ఖానాపూర్ నర్సయ్య, ఆనంద్, మహేష్, జనార్ధన్, రాజారెడ్డి, తుక్క రెడ్డి, శ్రీను, దశరథ, నగేష్, దేవయ్య, నరసయ్య, విజయ్, లక్ష్మారెడ్డి, బిచ్చల వెంకటేష్, నవీన్ శ్రీకాంత్, తదితరులు పరామర్శించారు.

## ఈసారి కారు పార్టీదే సర్కారు

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సతీమణి రాధిక



**జగిత్యాల అక్టోబర్ 11 (ప్రజామంటలు):** 41 వ వార్డులో లడ్డు ఖాజా హెూటల్ వద్ద నుండి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధిక. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ.... ఈసారి కూడా కారు గుర్తుకు ఓటు వేసి జగిత్యాల ఎమ్మెల్యే గా సంజయ్ కుమార్ ను అలాగే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కే సర్కారు కట్టబెట్టాలని కోరారు.



**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 34 రోజులపాటు 50,000 మంది గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు ఆధ్వర్యంలో డిపిఓ రంగాచారికి వినతి పత్రం అందజేత. పాల్గొన్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా మండల నాయకులు గుర్రం లాజర్, కుంభం రాజు, గుర్రం ప్రవీణ్.**

## బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా రాజేందర్ యాదవ్



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 11 (ప్రజామంటలు) :** కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు సమక్షంలో జరిగిన ఇబ్రహీంపట్నం మండల బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షుల సమావేశంలో మండల గ్రామ శాఖ అధ్యక్షుల ఫోరమ్ అధ్యక్షుడుగా ఇబ్రహీంపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు రెబ్బట్టి రాజేందర్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రెబ్బటి రాజేందర్ యాదవ్ నిఖార్సయిన గులాబీ నాయకుడని మొదటి నుండి తన వెంట ఉండి తన గెలుపు కోసం చాలా కష్టపడ్డాడని గుర్తు చేశారు. అనంతరం రెబ్బటి రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే తన పైన పెట్టిన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని కల్వకుంట్ల సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. తనను నియమించిన ఎమ్మెల్యే కు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు.

## రైల్వే వైద్యాధికారులచే ఆరోగ్య శిబిరము



**జమ్మికుంట అక్టోబర్ 11 (ప్రజామంటలు):** జమ్మికుంట రైల్వే వైద్యాధికారులచే ఆరోగ్య శిబిరము రైల్వే స్టేషన్ ఆవరణలో నిర్వహించబడింది. ఈ శిబిరమునకు దాదాపు వంద మంది పెన్షనర్లు వచ్చి ఈసివజి, రక్త పరీక్ష, బిపి, మధుమేహం మొదలగు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరాన్ని నిర్వహించుటకు కాజీపేట నుండి డాక్టర్ హరిబాబు డిఎంఓ మరియు ఆరుగురు వైద్య బృంది వచ్చారు. పరీక్షల అనంతరం మందులు,సలహాలు ఇచ్చారు. ఇలాంటి వైద్య శిబిరాలు భవిష్యత్తులో ప్రతీ మూడు నెలలకొకసారి నిర్వహించుటకు ప్రయత్నము చేస్తామని, దాసరి. రాజేశ్వ ప్రెసిడెంట్, ఆర్‌పిడబల్యూఏ జేఎంకేటి బ్రాంచ్ అధ్య క్షులు, తెలియ చేసారు. కార్యవర్గ సభ్యులు పి. మాణిక్యాల రావు, బి. విద్యాసాగర్. ఎస్. మల్లేశం, ఎండి. ఖాదర్ ఖాన్, టి. వెంకటస్వామి, ఎస్. రాజయ్య మొదలగువారు పాల్గొన్నారు.

## ఓటుకు నోటు కేసు.. విచారణ వాయిదా వేసిన సుప్రీంకోర్టు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఓటుకు నోటు కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి వేసిన పిటిషన్ పై విచారణ వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. అయితే, ఓటుకు నోటు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును చేర్చాలి అంటూ సుప్రీం కోర్టులో ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.. 2017లో ఓటుకు నోటు కేసులో రెండు పిటిషన్లు వేశారు ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణ రెడ్డి.. రెండు పిటిషన్ల విషయానికి వెళ్తే.. ఓటుకు నోటు కేసులో చంద్రబాబును నిందితుడిగా చేర్చాలంటూ ఒక పిటిషన్ వేయగా.. తెలంగాణ ఏసీబీ నుంచి కేసును సీబీఐకి బదిలీ చేయాలంటూ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి.. సిద్ధార్థ లూత్రా అందుబాటులో లేరని కేసు నాలుగు వారాలు వాయిదా వేయాలని కోరారు.

## ప్రజలను చైతన్యం చేసేది పత్రికలు

### ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**మల్లాపూర్ అక్టోబర్ 11 (ప్రజామంటలు):** ప్రభుత్వం-ప్రజలకు మధ్య వారధి పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువేయడంలో వాటి పాత్ర కీలకమని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు. తెలంగాణ కేసరి తెలుగు దినపత్రిక 16వ వార్షికోత్సవం సందర్భంగా ముద్రించిన ప్రత్యేక శీర్షికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజా నిజాలను నిగ్గు తేర్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కేసరి జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బండారి సదాశివకుమార్, మల్లాపూర్ మండల రిపోర్టర్ మోర సతీష్, ఇబ్రహీంపట్నం రిపోర్టర్ నరేందర్, మెట్ పల్లి నేటి కేసరి రిపోర్టర్ బాశెట్టి హరీష్ పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

### మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండలాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

**మల్లాపూర్ అక్టోబర్ 11 (ప్రజామంటలు):** రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి వర్గ బేధాలు లేకుండా అల్లర్లు జరుగకుండా ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. ఈరోజు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక (క్రిటికల్) గ్రామాలను, అక్కడి పోలింగ్ కేంద్రాలను పరిశీ లించారు. పోలింగ్ బూత్ల దగ్గర ప్రహరీ గోడ మొదల గునవి ముందస్తు అవసరాలు అక్కడ ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని అన్నారు . జిల్లా లో మొత్తం 927 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఇందులో నార్మల్ పోలింగ్ కేంద్రాలు 679 మరియు క్రిటికల్ పోలింగ్ 248 గుర్తించడం జరిగింది అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించా లని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు




తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. గ్రామం లోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామము, జిల్లా అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఒకరికి ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీ తో పాటు డి.ఎస్.పి రవీంద్ర కుమార్, మెట్ పల్లి సీఐ లక్ష్మి నారాయణ, ఎస్.ఐ లు చిరంజీవి, ఉమసాగర్, నవీన్ లు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు మార్పులు చేర్పులకు

# హెల్ప్ లైన్ నెంబర్ 1950



**జగిత్యాల అక్టోబర్ 11 (ప్రజామంటలు):** ఓటరు నమోదు, మార్పులు- చేర్పులు, నూతన ఎపిక్ కార్డులు, తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1950 కంట్రోల్ రూం ద్వారా సందేహాలు, సమస్యలను నివృత్తి చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా తెలిపారు.

జిల్లా కేంద్రంలోన ఐడిఓసిలో ఓటరు నమోదుకు సంబంధించిన ఓటరు హెల్ప్ లైన్ నెంబర్ 1950 ఏర్పాటు చేసి ఓటర్ల వివరాలను, సమస్యలను నివృత్తి చేసుకోవడం జరుగుతున్నదని, ఇప్పటి వరకు 370 కాల్స్ రావడం జరిగిందని తెలిపారు. ఈ హెల్ప్ లైన్ ద్వారా ఓటరు నమోదు, మార్పులు- చేర్పులు, నూతన ఎపిక్ కార్డులు, తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసు కుంటున్నారని కలెక్టర్ వివరించారు. ఈ కాల్స్ సెంటర్లో ప్రత్యేక సిబ్బంది సంధ్య, సంతోష్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని సందేహాలు, సమస్యలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆనంద నిలయంలో డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు

### బహుమతుల వితరణ





**జగిత్యాల అక్టోబర్ 11 (ప్రజామంటలు):** అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఆనందనిల యంలో కార్యక్రమం ఏర్పాటు చేయనైనది, ఈ కార్యక్రమంలో భాగముగా పిల్లలకు డ్రాయింగ్, వ్యాస రచన పోటిలు నిర్వహిం చటం జరిగింది. ప్రతిభ చూపిన పిల్లలలకు బహుమతులు జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ అందించారు. పిల్లలచే ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. బాలలపై జరుగుతున్న వేధింపులను దాడులు, బాల్య వివాహాలు జరగకుండా బాలకార్మికులు గా మారకుండా అందరు శ్రద్ధగా చదువుకొని మంచి స్తాయిలో ఉ ండుటకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశములో సి.డి.పి.వో యం.వీరలక్ష్మి, ప్రిన్సిపాల్ షభాన, సూపర్వైజర్లు మరియు జిల్లా కోఆర్డినేటర్ వి.మధుకుమార్ మిషన్ కోఆర్డినేటర్ అశ్విని ఐసిపిఎస్, చైల్డ్ లైన్ సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



**జనగామ అక్టోబర్ 11 (ప్రజామంటలు):**



పల్లా రాజేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ జనగామ ఎం.ఎల్.ఎ అభ్యర్థి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రములోని, షామిర్ పేట గ్రామ పరిధిలో గల వికాస్ నగర్ లో ఏర్పాటు చేసిన జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, టిఎస్ఆర్టిసి చైర్మన్, డా. టి. రాజయ్య, బోడకుంట్ల వెబ్కటేశ్వ ర్లు, మాజీ ఎంఎల్సి బస్వరాజ్ సారయ్య, పాగాల సంపత్ రెడ్డి, జెడ్.పి. చైర్మన్/ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జెల్లీ సిద్దయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు. జనగామ నియోజకవర్గం 08 మండలాల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మొత్తం 3500 మంది హాజరు అయ్యారు.

prajamantalau daily pages (12-10)_times of varha main (13-2).qxd 10/12/2023 4:52 AM Page 7





# ఒంటిమీద చైతన్య ఆనవాలు లేకుండా చేసిన సమంత..

నటి సమంత తెలుగులో అంచెలు అంచెలుగా కష్టపడి పైకి ఎదిగిన నటి. ఆమెకి కష్టమంటే ఏంటో తెలుసు, అందుకే మనసులో ఏదీ దాచుకోకుండా తనకి ఏది చెప్పాలని అనిపించినా వెంటనే చెప్పేస్తుంది. అటువంటి సమంత ఒక్కోసారి సమాజంలో జరిగే సంఘటనలకు కూడా సాంఘీక మాధ్యమం ద్వారా స్పందిస్తూ ఉంటుంది. కెరీర్ లో ఎలా అయితే కష్టపడి అగ్ర స్థాయికి చేరుకుందో, సమంత వ్యక్తిగత జీవితంలో కూడా చాలా ఆటుపోట్లు వున్నాయి. అందులో ఒకటి ఆమె వైవాహిక జీవితం. అక్కినేని వంశానికి చెందిన నాగచైతన్యని వివాహం చేసుకొని అక్కినేని వారి కోడలు అయింది. అంతవరకు బాగానే వుంది. చైతన్య మీద వున్న ప్రేమకి చిహ్నంగా తన ఒంటిమీద ఒక పచ్చబొట్టు (టాట్టూ అని అంటారు కదా) కూడా వేయించుకుంది, అంటే ఎంతలా చైతన్యని ప్రేమించిందో ఆ పచ్చబొట్టు వేయించుకొని మరీ చెప్పింది. అయితే ఆ తరువాత ఇద్దరి మధ్య ఏవో విభేదాలు వచ్చి విడిపోవాలని అనుకున్నారు, విడిపోయారు. మరి సమంత వొంటి మీద ఆ పచ్చబొట్టు కూడా అలాగే ఉండిపోయింది. కానీ ఇప్పుడు ఆ ఆనవాలు కూడా ఎందుకు అని అనుకుందో ఏమిటో, సమంత ఆ పచ్చబొట్టుని కూడా తీయించేసింది. చైత్యన్యని అంటే అతని స్నేహితులూ, ఇంట్లో వాళ్ళూ 'చై' అని పిలుస్తూ అంటారు. అందుకే 'చై' అనే పేరుమీద పచ్చబొట్టు నడుము మీద వేయించుకుంది. అయితే మొన్న దుబాయ్ లో ఒక ఈవెంట్ కి హాజరయిన సమంత వంటి మీద ఆ 'చై' పచ్చబొట్టు మాయం అయిపొయింది. అంటే సమంత ఆ గుర్తు కూడా వద్దు అని తీయించేసుకుంది. ఎక్కడా కూడా చైతన్య ఆనవాలు ఇక లేకుండా



పచ్చబొట్టు కూడా చెరిపించేసుకుంది. దీనితో సమంత మరి ఇక ఈ జన్మలో చైతన్యని కలవదు అని అర్థం అయిపొయింది అని ఆమె అభిమానులు సాంఘీక మాధ్యమంలో అంటున్నారు. సమంత, చైతన్య మళ్ళీ కలుస్తారేమో అనే వార్తలు ఆమధ్య కొన్ని వచ్చాయి, కానీ సమంత ఇలా చైతన్య ఆనవాలు ఎక్కడా కనపడకుండా కూడా తీసెయ్యడంతో చైతన్యని కలిసే ప్రసక్తి లేదని చెప్పకనే చెప్పింది సమంత. అయితే మొత్తం నాలుగు చోట్ల సమంత పచ్చబొట్లు వేయించుకుంది, అందులో మూడు చైతన్యకి సంబంధించినవే అని ఇంతకు ముందు చాలా సార్లు చెప్పింది. అయితే ఇప్పుడు చై పేరుతో వున్న పచ్చబొట్టు తీయించేసింది. మరి మిగతావి కూడా తీయించేసినట్టేనా అని నెటిజన్స్ అడుగుతున్నారు.

# అర్జున్‌రెడ్డికి పదింతలు

## రోమాన్స్‌తో మునిగిపోయిన రష్మిక, రణబీర్ కపూర్

బాలీవుడ్ లోనే కాదు, చాలామంది సినిమా ప్రేక్షకుల కళ్ళు అన్నీ ఈ 'యానిమల్' అనే సినిమా మీదే వున్నాయి. ఎందుకంటే ఈ సినిమాలో రణబీర్ కపూర్ కథానాయకుడు అయితే, ఇందులో నేషనల్ క్రష్ అని పేరు పొందిన రష్మిక మందన్న కథానాయిక. ఇవన్నీ కాకుండా దీనికి 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్' ఫెమ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా . ఈ సినిమా టీజర్ కొన్ని రోజుల క్రితం విడుదలైంది, అది వైరల్ అయింది కూడా, అందులో విషయం ఉందని అర్థం అయింది, అందుకని ఈ సినిమా కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. ఈరోజు ఈ సినిమా నుండి ఒక పాటను విడుదల చేశారు. అయితే ఈ పాటని చూసాక, సందీప్ వంగా, ఈ 'యానిమల్' మొదట పోస్టర్ రణబీర్ లుక్ విడుదల చేసినప్పుడు ఎక్కువ హింస ఉండొచ్చు అని అనుకున్నారు. అయితే ఇప్పుడు ఈ పాటని చూసాక, సందీప్ ఈ సినిమాలో రొమాన్స్ కూడా చాలా ఎక్కువ పాళ్ళలో పెట్టినట్టుగా కనపడుతోంది. హిందీ పాట సన్నివేశంలో మధ్య మధ్యలో తెలుగు మాటలు కూడా పెట్టాడు సందీప్. రష్మిక మందన్న గీత అనే పాత్రలో కనపడనుంది, అయితే ఆమె తెలుగు అమ్మాయిగా సినిమాలో చేస్తోంది అని అర్థం అవుతోంది. సందీప్ రెడ్డి వంగా 'అర్జున్ రెడ్డి' సినిమా విజయ్ దేవరకొండతో చేసి దర్శకుడిగా సెన్సేషనల్ క్రియేట్ చేసాడు, అలాగే అదే సినిమాని హిందీలో 'కబీర్ సింగ్' పేరుతో షాహిద్ కపూర్‌తో చేసి అక్కడ కూడా అదే సెన్సేషన్ క్రియేట్ చేసుకున్నాడు. ఇప్పుడు 'యానిమల్' సినిమాతో మరో సెన్సేషన్ క్రియేట్ చెయ్యడానికి రెడీ అవుతున్నట్టుగా కనపడుతోంది. అందుకే ఇందులో 'అర్జున్ రెడ్డి' కన్నా ఓ పదింతలు ఎక్కువ రొమాన్స్, అలాగే దానికి తగ్గ వైలెన్స్ కూడా వుండబోతోంది అని అర్థం అవుతోంది. ఇందులో రష్మిక గీతాంజలి లేదా గీత పాత్రలో కనపడుతోంది అని అర్థం అవుతోంది. ఈ 'యానిమల్' సినిమా ఒక్క హిందీలోనే కాకుండా, దక్షిణాదిలో కూడా విడుదల చెయ్యడానికి చిత్ర నిర్వాహకులు భారీ ఎత్తున ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిసింది. ఇప్పుడు ఈ పాటలో రణబీర్, రష్మికల లిప్ లాక్ సన్నివేశాలు, ముద్దులు ఓ రేంజ్ లో ఉన్నాయని నెటిజన్స్ అంటున్నారు. ఇక సినిమాలో



ఇలాంటివి ఎన్ని పెట్టాడో అని కూడా సాంఘీక మాధ్యమంలో చర్చలు చేస్తున్నారు. రణబీర్ ని ఒక మాస్ అవతార్ లో సందీప్ చూపించనున్నాడు ఈ సినిమాలో, అలాగే ఈ సినిమా విడుదలైన టీజర్, పాటలో విజువల్స్ కూడా అదిరాయి. రణబీర్, రష్మికల వివాహం ఇంట్లో వాళ్ళకి నచ్చలేదేమో, అందుకే తాము ఎంతకూ తెగించామో చెప్పడం కోసం, కుటుంబ సభ్యుల ముందే లిప్ లాక్ ఇద్దరూ పెట్టుకోవటం, ఆ తరువాత విమానం లో రొమాన్స్, ఇక పాటంతా కూడా వాళ్ళిద్దరి ఇంటిమసి సన్నివేశాలతో సందీప్ వంగా కుర్రకారుకి ఏమి కావాలో అన్నీ మసాలాలు ఈ సినిమాలో బాగా దట్టించినట్టు కనపడుతోంది. ఈ సినిమాలో అనిల్ కపూర్, రణబీర్ కపూర్ తండ్రిగా, బాబీ డియోల్ విలన్‌గా కనిపించనున్నారు. 'పెళ్లి' ఫెమ్ పృథ్వి కూడా ఒక పాత్రలో కనిపించనున్నాడు అని తెలిసింది.

# అశ్విన్‌కు బదులు శార్దూల్ బెటర్




వన్డే ప్రపంచకప్‌లో భారత్ రెండో మ్యాచ్‌కు సిద్ధమైంది. దిల్లీ వేదికగా అఫ్గానిస్థాన్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే ఈ మైదానంలో అదనంగా మరొక బ్యాటర్‌తో బరిలోకి దిగితే బాగుంటుందని మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ సూచించాడు. అందుకోసం ఒక స్పిన్నర్‌ను తగ్గించుకుని పేస్ ఆల్‌రౌండర్‌ను తీసుకోవాలని పేర్కొన్నాడు. దిల్లీ మైదానం బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని.. స్పిన్నర్ల ప్రభావం చాలా తక్కువని తెలిపాడు. దక్షిణాఫ్రికా - శ్రీలంక జట్ల మధ్య మ్యాచ్ ఇందుకు ఉదాహరణగా వెల్లడించాడు. అయితే, అఫ్గాన్ జట్టులో స్పిన్నర్లే కీలకమని.. వారితో భారత బ్యాటర్లకు సవాల్ తప్పదని వ్యాఖ్యానించాడు."హార్దిక్ పాండ్య పూర్తి స్థాయి పేసర్‌గా అనిపించడం లేదు. అతడిని మూడో ఫాస్ట్ బౌలర్‌గా పరిగణించలేం. అతడు ఒత్తిడిగా భావిస్తున్నాడు. ఇది ఆసీస్‌తో మ్యాచ్‌లో స్పష్టంగా కనిపించింది. ఇక దిల్లీ పిచ్ బ్యాటింగ్‌కు స్వర్గధామం. మరీ ముఖ్యంగా స్పిన్నర్లకు సహకారం చాలా తక్కువ. కాబట్టి, అఫ్గాన్‌తో మ్యాచ్‌కు రవిచంద్రన్ అశ్విన్‌కు చోటు దక్కడం కష్టమే. భారత్ తన బ్యాటింగ్ ఆర్డర్‌ను పెంచుకోవాలి. అదే విధంగా పేస్ బౌలింగ్‌ను కూడా పటిష్ఠం చేసుకోవాలి. అందుకోసం అశ్విన్‌కు బదులు శార్దూల్ ఠాకూర్ లేదా మహమ్మద్ షమీని తీసుకోవడం ఉత్తమం" అని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. దిల్లీ మైదానంలో దక్షిణాఫ్రికా-శ్రీలంక మ్యాచ్‌లో భారీగా పరుగులు నమోదయ్యాయి. తొలుత సౌతాఫ్రికా 428/5 స్కోరు సాధించగా.. అనంతరం లక్ష్య ఛేదనలో 326 పరుగులు చేసింది. దీంతో ఒకే మ్యాచ్‌లో 750కిపైగా పరుగులు నమోదు కావడం గమనార్హం. దక్షిణాఫ్రికా జట్టులో ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు బాదారు. ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత టాప్ -3 బ్యాటర్లు డకౌట్‌గా వెనుదిరిగిన సంగతి తెలిసింది. బ్యాటింగ్‌కు అనుకూలమైన ట్రాక్‌పై ఈ సారి చెలరేగాలని అభిమానులు ఆశిస్తున్నారు. అఫ్గాన్‌ను తక్కువగా అంచనా వేస్తే బోల్తా పడక తప్పదు. బలమైన జట్లకు షాకిచ్చే సత్తా ఆ జట్టు సొంతం.

# బంగ్లా ఆటగాళ్లందరికీ ఫైన్

ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో మంగళవారం ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓడిన బంగ్లాదేశ్‌కు షాక్ తగిలింది. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్‌రేట్‌ను నమోదు చేసినందుకు బంగ్లాదేశ్‌పై ఐసీసీ చర్యలు తీసుకుంది. స్లో ఓవర్ రేట్ కారణంగా బంగ్లా జట్టు ఆటగాళ్ల మ్యాచ్ ఫీజ్‌లో 5 శాతం కోత విధించింది. నిర్దేశిత సమయంలో బంగ్లాదేశ్ జట్టు ఓ ఓవర్ తక్కువగా వేయడంతో ఐసీసీ ఈ ఫైన్ విధించింది. ఎమిరేట్స్ ఐసీసీ ఎలైట్ ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీ జవగల్ శ్రీనాథ్ బంగ్లాదేశ్‌పై చర్యలు తీసుకున్నారు. ఐసీసీ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఆర్టికల్ 2.22 ప్రకారం. బంగ్లా ఆటగాళ్లందరికీ ఈ ఫైన్ వర్తిస్తుంది. ఆర్టికల్ 2.22 ప్రకారం..

నిర్ణీత సమయంలో బౌలింగ్ చేయడంలో విఫలమైన ప్రతి ఓవర్‌కు ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 5 శాతం జరిమానా విధించబడుతుంది. ఆన్‌ఫీల్డ్ అంపైర్లు ఎహసాన్ రజా, పాల్ విల్సన్.. థర్డ్ అంపైర్ అడ్రియన్ హోల్డ్‌స్టాక్, ఫోర్త్ అంపైర్ కుమార ధర్మసేన బంగ్లా ఆటగాళ్లపై ఛార్జ్ తీసుకున్నారు. ఐసీసీ విధించిన ఈ జరిమానాను బంగ్లా కెప్టెన్ షకీబుల్ హసన్ అంగీకరించాడు. దీంతో ఐసీసీ ప్యానెల్ ముందు హాజరుకు అతనికి మినహాయింపు లభించింది. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లా 137 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 364 పరుగుల భారీ స్కోర్ చేసింది. డేవిడ్ మలాన్ (140) సెంచరీ చేశాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లా 48.2 ఓవర్లలో 227 పరుగులు మాత్రమే చేసింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో లిటన్ దాస్ (76) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రీస్ టాప్లే (10-1-43-4) బంగ్లా పతనాన్ని శాశించాడు.

# ప్రపంచకప్‌లో చరిత్ర సృష్టించిన పాకిస్తాన్

ఐసీసీ పురుషుల వన్డే ప్రపంచకప్ టోర్నీలో పాకిస్తాన్ చరిత్ర సృష్టించింది. వన్డే ప్రపంచకప్‌లో భారీ లక్ష్యాన్ని ఛేదించిన జట్టుగా పాక్ నిలిచింది. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 345 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన పాకిస్థాన్ ఈ రికార్డు ఖాతాలో వేసుకుంది. పురుషుల వన్డే ప్రపంచకప్ చరిత్రలో ఇదే ఇప్పుడు అత్యధిక ఛేజింగ్. దాంతో ఐర్లాండ్ రికార్డు బద్దలు అయింది. 2011 వన్డే ప్రపంచకప్ ఎడిషన్‌లో బెంగళూరులో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐర్లాండ్ 328 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఇప్పటివరకు వన్డే ప్రపంచకప్ చరిత్రలో ఇదే అత్యధిక ఛేజింగ్‌గా ఉంది. తాజాగా ఐర్లాండ్ రికారును పాకిస్తాన్ బ్రేక్ చేసింది.


ఈ జాబితాలో బంగ్లాదేశ్ మూడో స్థానంలో ఉంది. 2019లో వెస్టిండీస్ నిర్ధేశించిన 322 లక్ష్యాన్ని బంగ్లా చేదించింది. 2015లో స్కాట్లాండ్ నిర్దేశించిన 319 పరుగుల లక్ష్యాన్ని బంగ్లా ఛేదించగా.. 1992లో జింబాంబ్వే నిర్ధేశించిన 313 లక్షాన్ని శ్రీలంక చేదించింది. ప్రపంచకప్ టోర్నీలో భారత్ 300 ప్లస్ స్కోర్ ఇప్పటివరకు సాధించలేదు. 2015లో జింబాబ్వే నిర్దేశించిన 286 పరుగుల లక్ష్యాన్ని భారత్ (288/4) ఛేదించింది. ఈ మ్యాచులో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 344 పరుగుల భారీ స్కోరు చేసింది. కుశాల్ మెండిస్ (122), సదీర సమరవిక్రమ (106) శతకాలతో చెలరేగారు. అనంతరం పాకిస్తాన్ 48.2 ఓవర్లలోనే మరో 6 వికెట్లు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. అబ్దుల్లా షఫీక్ (113), మహమ్మద్ రిజ్వాన్ (131 నాటౌట్) సెంచరీలు బాదారు. ఈ విజయంతో పాక్ ప్రపంచకప్ 2023లో రెండో విజయాన్ని అందుకుంది.

# "మాట ముచ్చట" కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి



**జగిత్యాల అక్టోబర్ 11 (ప్రజామంటలు):** రాయికల్ మండలం అయోధ్య గ్రామంలో స్థానిక మహిళలు మరియు కార్యకర్తలతో కలిసి "మాట ముచ్చట" కార్యక్రమంలో పాల్గొని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి గురించి వివరించి గ్రామంలోని పలు సమస్యలపై చర్చించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు రవీందర్, కోరే కుమార్, తిరుపతి, శ్రీనివాస్, రాజేష్, కచ్చ తిరుపతి, సురేష్,రాము మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ స్టేడియంను పేల్చేస్తామంటూ బెదిరింపు



ప్రపంచ కప్ 2023 ఇప్పుడు పూర్తి స్వింగ్‌లో సాగుతోంది. భారత్ వర్సెస్ పాకిస్థాన్‌లు తలపడే మ్యాచ్ కోసం ప్రపంచం అంతా ఎదురుచూస్తోంది. అక్టోబర్ 14న దాయాదుల పోరు జరగనుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ప్రపంచకప్‌లో ఈ గొప్ప మ్యాచ్ జరగనుంది. ఎప్పటిలాగానే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఉత్సుకత నెలకొని ఉంది. ఈసారి కూడా ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియంలో జరగడం వల్ల భారీ సంఖ్యలో అభిమానులు తరలిరానున్నారు. ఈ మ్యాచ్‌కు అభిమానులే కాదు, పలువురు ప్రముఖులు కూడా స్టేడియంలో హాజరుకానున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ మ్యాచ్‌కు భద్రత, కట్టుదిట్టం చేయడం సహజం. అయితే, ఈ క్రమంలో స్టేడియంను బాంబుతో పేల్చివేస్తానని బెదిరించిన ఓ వ్యక్తిని గుజరాత్ పోలీసులు అరెస్టు చేశారు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ సమయంలో ఇలాంటి బెదిరింపులు, వికృత చేష్టల భయం ఎప్పుడూ తలెత్తుతూనే ఉంటుంది. ఇలాంటి పెద్ద టోర్నమెంట్‌లు లేదా సిరీస్‌ల సమయంలో బెదిరింపు ఇమెయిల్‌లు లేదా లేఖలు తరచుగా వస్తుంటాయి. ఇటువంటి పరిస్థితిలో, భద్రతా సంస్థలు దీని గురించి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటాయి. ఎలాంటి సంఘటనలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవడంలో పోలీసులు నిమగ్నమయ్యారు. వార్తా సంస్థ పీటీఐ కథనం ప్రకారం, అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో హిస్టరీ-షీటర్‌ను అరెస్టు చేసింది. సమాచారం ప్రకారం, ఈ వ్యక్తి కొద్ది రోజుల క్రితం భారత క్రికెట్ నియంత్రణ మండలికి ఒక ఇమెయిల్ పంపాడు. అందులో అక్టోబర్ 14 న జరగనున్న ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్ సందర్భంగా నరేంద్ర మోడీ స్టేడియంను పేలుస్తానని బెదిరించాడు. అరెస్టయిన నిందితుడి పేరు కరణ్ మావి. కాగా అతడు మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాకు చెందినవాడు. క్రైమ్ బ్రాంచ్ ప్రకారం, మావిపై ఐపీసీ సెక్షన్ 505 (1) బి, 506 (2) కింద కేసులు నమోదు చేశారు. మావి ఇప్పటికే మధ్యప్రదేశ్‌లో అత్యాచారం, మానవ అక్రమ రవాణా వంటి కేసుల్లో దోషిగా తేలాడు. ఈ ఇమెయిల్ మాత్రమే కాదు, కొన్ని రోజుల క్రితం ఖలిస్తానీ ఉగ్రవాద సంస్థ కూడా ప్రపంచ కప్ సందర్భంగా బెదిరించింది. కెనడాలో ఉన్న సిక్ ఫర్ జస్టిస్ అనే ఖలిస్తానీ ఉగ్రవాద సంస్థ అధినేత గురుపత్వంత్ సింగ్ పన్ను కూడా ప్రపంచ కప్ ప్రారంభానికి ముందు క్రికెట్ ప్రపంచ కప్‌ను ఉగ్రవాద ప్రపంచ కప్‌గా మారుస్తానని బెదిరించాడు. అప్పటి నుంచి భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు అదనపు భద్రతా ఏర్పాట్లు చేశారు.

# ఖరీదైన ఆటగాడిగా నిలిచిన పవన్ సెహ్రావత్

**ముంబయి:** ప్రొ కబడ్డీ లీగ్ సీజన్-10 కోసం జరుగుతున్న వేలంలో పవన్ సెహ్రావత్ ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. అతడిని తెలుగు టైటాన్స్ ఏకంగా రూ.2.60 కోట్లు పెట్టి దక్కించుకుంది. గత సీజన్లో తమిళ్ తలైవాస్ పవన్‌కు రూ.2.26 కోట్లు వెచ్చించగా.. ఈసారి టైటాన్స్ అంతకుమించిన మొత్తంతో ఈ ఆటగాడిని సొంతం చేసుకుంది. ఇరాన్ స్టార్ మహ్మద్‌రెజా (రూ.2.35 కోట్లు) వేలంలో రెండో ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. ఎక్కువ మొత్తం పలికిన విదేశీ ఆటగాడు కూడా అతడే. రెజాను పుణెరి పల్టాన్ దక్కించుకుంది. మణిందర్ సింగ్‌ను బెంగాల్ వారియర్స్ రూ.2.12 కోట్లు పెట్టి సొంతం చేసుకుంది. ఫజల్ (గుజరాత్ టైటాన్స్, 1.60 కోట్లు), సిద్ధార్థ్ దేశాయ్ (హరియాణా స్టీలర్స్, రూ.కోటి), మీటూశర్మ (యూ ముంబా, రూ.93 లక్షలు), విజయ్ మలిక్ (యూపీ యోధాస్, రూ.85 లక్షలు), గమాన్ (దబంగ్ దిల్లీ, రూ.85 లక్షలు), చంద్రన్ రంజిత్ (హరియాణా స్టీలర్స్, రూ.62 లక్షలు), రోహిత్ గులియా (గుజరాత్ టైటాన్స్, రూ.58.50 లక్షలు), వికాశ్ (బెంగళూరు బుల్స్, రూ.55.25 లక్షలు) భారీ ధరలు పలికారు. డిసెంబర్ 2న ప్రొ కబడ్డీ లీగ్ సీజన్-10 ఆరంభం కానుంది.

# జ్యోతిసురేఖ, కోనేరు హంపికి ఘన స్వాగతం

**గన్నవరం:** ఆసియా క్రీడల్లో బంగారు పతకాలు సాధించిన జ్యోతిసురేఖ స్వదేశానికి చేరుకున్నారు. కోనేరు హంపితో కలిసి గన్నవరం విమానాశ్రయానికి ఆమె చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి అభిమానులు ఘన స్వాగతం పలికారు. చైనాలోని హాంగ్‌జౌలో జరిగిన ఆసియా క్రీడలు ఆర్చరీలో ఒకేసారి మూడు స్వర్ణాలు సాధించటం గర్వంగా ఉందని జ్యోతిసురేఖ తెలిపారు. చెస్‌లో రజతం సాధించడం ఆనందంగా ఉందని కోనేరు హంపి పేర్కొన్నారు. ఆసియా క్రీడల్లో చెస్ పోటీలు రెగ్యులర్‌గా జరిగేవి కావని.. 2006, 2010 తర్వాత మళ్లీ ఈ ఏడాదే జరిగాయని వెల్లడించారు. ఈసారి ఆసియా క్రీడల పట్టికలో భారత్ 107 పతకాలతో (28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్యాలు) నాలుగో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com